జమీన్ రైతు

Regd. No. H. NL. 19
స్థాపితం: 1930
సంపుటి: 57 సంచిక: 41
10-10-1986
శుక్రవారం
14 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

మళ్లీ మంత్రుల అసమ్మతి- చెలిమికి ఉపేంద్ర సమ్మతి?

మా హైదరాబాదు ప్రతినిధి

మంత్రిమండలిలో అసమ్మతి అన్నది ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి వినిపిస్తున్న వార్తే. అయితే అది ఇప్పటివరకు ఒక నిర్దిష్టరూపం సంతరించుకోవడం జరగలేదు; నాదెండ్ల ఉదంతంలో తప్ప సఫలీకృతమైన సాఫల్యం ఒక్కటైనాలేదు. అయినా ఎప్పటికప్పుడు ఆ ప్రయత్నాలు జరగడం మామూలే!

ఇప్పుడూ రాజధానిలో అటువంటిదే మరొక తాజాప్రయత్నం మొదలైంది; దీనికి ప్రేరకుడు, ప్రోత్సాహకుడు, నాయకుడు శ్రీ జానారెడ్డి. తెలుగుదేశం మంత్రులలో పరిపాలనాదక్షత, జనాకర్షణ, అధికారులపై అదుపు ఎవరికైనా వున్నాయా అంటే- అది జానారెడ్డి కొక్కడికే! ఎంతో అనుభవం, రాజకీయ పరిజ్ఞానం కల్గిన రెవిన్యూమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆఫీసుకూడా నిర్మానుష్యంగా వాపురుమంటుంటుంది కాని, జానారెడ్డి కార్యాలయంలో ఎప్పుడూ కిటకిటే! కొందరు జూనియర్ మంత్రులకు అధికార్లు మాటవినకుంటే ఆయన ఆదుకుంటుంటారు కూడా!

వ్యక్తిత్వం కలిగినవారు కాబట్టే, జానారెడ్డి ఎన్టీఆర్ మంత్రివర్గంలో మొదటి నుంచీ ఇమడలేకపోతున్నారు. క్యాబినెట్ సమావేశాలలో, బయటకూడా తన నిర్ణయాలను ప్రశ్నించే ధైర్యం ప్రదర్శిస్తున్న జానారెడ్డిని వదిలించుకోవాలనే ఆలోచన ఎన్టీఆర్‌లోకూడా చాలాకాలం నుంచి వుంది.

ముఖ్యమంత్రికి ఒక్క జానారెడ్డే కాదు- ఎస్. రామచంద్రారెడ్డి కె.ఇ.కృష్ణమూర్తి ఇత్యాదులపైకూడా సదభిప్రాయం లేదు. అనగనగా మంత్రులపై అవినీతి నిరోధకశాఖ దర్యాప్తుకు ఆదేశించడంలోనే ఆయన తన అభిప్రాయాన్ని పరోక్షంగా వ్యక్తం చేశారు. మంత్రి మండలిలో మార్పులంటూ జరిగితే వీరి కొనసాగింపు సందేహాస్పదమే!

జానారెడ్డికికూడా, తమకే క్షణంలోనైనా ముప్పు ముంచుకుని రావచ్చునన్న విషయం తెలుసు. అందువల్ల తమకు ఉద్వాసన చెప్పడమంటూ జరిగితే బలప్రదర్శనచేసి, బెదురు పుట్టించి, వీరోచితంగా మంత్రిత్వాలు వదులుకొని, ప్రజలలో పార్టీలో సంచలనం సృష్టించాలని

—కొరవ 6వ పేజీలో



పరుగులరాణి పి.టి.ఉషకు దేశం యావత్తు బ్రహ్మరథం పడ్తూంది; ప్రశంసల్లో పోటీలు పడి అభినందించి ఉత్తేజిస్తున్నాయి; కనక వర్షం కురిపిస్తున్నాయి.

పదవ ఆసియాడ్‌లో, ప్రపంచం ముందు భారతదేశం ప్రతిష్ఠ పాతాళానికి దిగజారిపోయే సమయంలో పదను తురంగంలా క్రీడారంగంలోకి దుమికి బంగారు పతకాలు జవురుకుని వచ్చిన పి.టి.ఉషకు ఈ సత్కారాలు ఎక్కువేమీ కాదు; పైపెచ్చు ఆమెవల్ల దేశానికి లభించిన కీర్తికిరీటం

స్వర్ణహారిణి పిటి ఉష

ధగధగలముందు, ఆమెకు దేశం అందిస్తున్న సన్మాన పరంపరలు వెలవెల పోతున్నాయనడం సత్యం కాని వాస్తవం.

ఉషే లేకుంటే, ఆసియా క్రీడోత్సవ పతకాల జాబితాలో ఇండియా ఎక్కడుండేది? ఎక్కడో శ్రీలంకవంటి అతిచిన్న దేశాల చాటుమాటున, సిగ్గుతో తల నేలవాల్చి నిలబడి వుండాల్సివచ్చేది; భారత క్రీడాకారులు ఆడిన ప్రతి ఆటలోనూ అప

—కొరవ 6వ పేజీలో

భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్

స్త్రీ ప్రేక్షకులకు విజ్ఞప్తి



"మన్నెంలో మొనగాడు" చిత్రం క్లయిమాక్స్ లో సూరీడును ఉరితీసే సన్నివేశం చూసి చలించిపోయి తే.29.9.86 ది. నెల్లూరు కళ్యాణి థియేటర్ లో "గుడిపాటి రమణమ్మ" అనే ఆమె వద్దు! ఉరితీయొద్దు అంటు పెద్దగా అరుస్తూ సొమ్మసిల్లి పడి పోయిన సంఘటన తెలిసింది ఇలాగే చాలా చోట్ల జరిగినట్లు వినవచ్చింది ఈ చిత్రకథనిజంగా జరిగిందే అయినా ప్రేక్షకులు కొంచెం గుండె నిబ్బరంతో, ఉద్రేక పడి పోకుండా ఇది కేవలం సినిమా అన్నదిదృష్టిలో పెట్టుకొని చూడవల్సిందిగా

మా విజ్ఞప్తి.

భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్

మన్నెంలో మొనగాడు

ఎ.గోపాల్ రెడ్డి B.Sc.(AG) కోడిరామకృష్ణ

నెల్లూరు: కళ్యాణిఫిల్మ్స్.

మద్రాస్ హైకోర్టు ప్రాంతంలో
పసందైన నెల్లూరు భోజనం
దొరకడంలేదనే చింత
ఇక అవసరం లేదు.
ఒకసారి విచ్చేయండి.

★

16-10-86 తేది
శుభారంభం

★

హొటల్ నాగార్జున
వెజిటేరియన్
14ఎ, బ్రాడ్వే-మద్రాసు

జయ పరాజయాలు ఇరువురికీ సమానం!

జిల్లా ప్రణాళికా మండలి అధ్యక్షత తరలివెళ్ళింది. రెవిన్యూ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి! ఉద్వాసన జరిగింది. ఉద్వాసన జరిగిందనడం తప్పని, ఆయనే ఆ పదవికి ఉద్వాసన చెప్పారని నల్లపరెడ్డి పక్షీయుల వాదన; కాదు, మేమే ఉద్వాసన చేయించాం అంటారు అవతలి వారు.

8 తేది ఉదయం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి మన జిల్లా ప్రణాళికామండలి అధ్యక్షుడుగా ఆరోగ్య మంత్రి శ్రీ ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావును నియమించారు. ముఖ్యమంత్రి వద్ద తమ మాట చెల్లుబాటును ఇది సూచిస్తుందని ఆనం రామనారాయణరెడ్డి, ఆయన వెంట వున్న ఎమ్మెల్యేత్రయం చాటుకుంటున్నారు. అయితే ఈ స్వోత్కర్షను యథాతథంగా నమ్మదగునా? నమ్మినా ప్రణాళికా మండలి వల్ల వారికి ఒరిగేదేముంది? వీరికి తరిగేదేముంది?

శ్రీనివాసులురెడ్డిగారు నిజంగానే విరక్తితో వదులుకోవాలనుకున్నారో, లేక పరిస్థితుల ప్రతికూలతను గమనించి మర్యాదగా తప్పుకోవాలనుకున్నారో మనం తేల్చిచెప్పలేం కాని, ఈ పదవికి ఆయన రాజీనామా సమర్పించిమాట మాత్రం వాస్తవం. శ్రీనివాసులురెడ్డిపై ఎన్టీఆర్‌కు చిన్న చూపు వుండివుంటే, ఆ రాజీనామాను అప్పటికప్పుడే ఆమోదించి వుండవలసింది కానీ అది 8 నెలలకు పైగా పెండింగులో పడింది. చివరకు మంత్రిగారు మరోసారి అడిగినతర్వాతే ఆమోదానికి నోచుకొన్నది ఈ పరిస్థితు

> **ప్లానింగ్ బోర్డుకు శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతను నిరోధించడంలో శాసన సభ్యులది విజయం- ఇంజనీర్ల బదలీలో శ్రీనివాసులు రెడ్డిది గెలుపు!**

లలో తమకు 'చిన్నతనం' ఏమిటి? ఎట్లావుంటుంది? అంటారు నల్లపరెడ్డి

అదీగాక, ప్లానింగ్‌బోర్డు ప్రెసిడెంట్‌గావుండి ఎవరుమాత్రం బావుకునేదేమీ వుండదు. జిల్లా మంత్రిగా వేదికపై కూర్చునే అవకాశం శ్రీనివాసులురెడ్డికి ఎప్పుడూ వుంటుంది ఆయన చేటిలను సిఫార్సులను అటు అధికారులు, ఇటు ఆరోగ్య మంత్రివర్యులు కాదంటారని అనుకోలేము. అందువల్ల మాకేమి చింత అన్నది వారి ధీమా!

ఆనంవారి వాదంమాత్రం ఇందుకు పూర్తిగా భిన్నం; స్వంతజిల్లాకు ఇక దూర్తిగా వుండాలని కోరి, తెచ్చుకున్న పదవిని తాము ఊడగొట్టాం కాబట్టి, మంత్రి వర్గంపై ఇది తమకు నైతికవిజయమని వారు భావిస్తున్నారు


ఇదిట్లావుంటే పి. డబ్ల్యు. డి. ఇంజనీర్ల బదలీల విషయంలో కూడా ఇరు వర్గాలు ముష్టాముష్టి బాహాబాహి పోట్లాడుకుంటున్నాయి. నెల్లూరు సెంట్రల్ డివిజన్ ఇంజనీరు శ్రీ కుమార్, గూడూరు ఇ. ఇ. శ్రీ చెంగయ్యల బదలీ రాజధానిలో తమ పలుకుబడికి నిదర్శనమని నల్లపరెడ్డి ప్రచారం చేసుకుంటున్నారు. కుమార్ సిండికేట్ ఎమ్మెల్యేల మాటను శిరసావహించేవాడట. లెక్కకు మించిన అవినీతి ఆరోపణలు రావడం, పత్రికలకెక్కి గుప్పుమనటంతో ఆయన్ను ఉన్నతాధికారులు తరలించారట. ఐతే ఈ బదలీ తమకు అవమానంగా భావించి ఎమ్మెల్యే త్రయం పి. డబ్ల్యు. డి. మంత్రి నుంచి స్టే తెచ్చిందట, అది తెలిసి మన మంత్రి సి. ఇ. ద్వారా ఆతడ్ని తక్షణం రిలీవ్ చేయించారట కుమార్‌ నోటి దురుసుతనమే మంత్రిగారికి మనస్తాపం కల్గించిందంటారు.

గూడూరు ఇఇకి కూడా ఎమ్మెల్యే త్రయం అతిజోక్యమే కష్టాలుకొనితెచ్చిందంటారు; ఆయన బదలీనినిలుపు చేయడంలోకూడా పాతం సిండికేట్ యత్నం నిష్ఫలమైనట్లు ది గూడూరుకి చెందిన ఒక ఆర్ అండ్ బి ఇంజనీరును కాపాడడంలోను వీరు విఫలమైనారట.

మొత్తంమీద ప్లానింగుబోర్డు అధ్యక్షతలో తనమీద గెలుపుసాధించామని ఎమ్మెల్యేలు చేస్తున్న ప్రచారాన్ని మంత్రిగారు విజయవంతంగా త్రిప్పికొట్టగల్గారు; రాజకీయ పలుకుబడి త్రాసులో జయాపజయాలను సమతూకం చేసుకోగల్గారు

ఇదిట్లావుంటే పి. డబ్ల్యు. డి. ఇంజనీర్ల బదలీల దుమారం హైదరాబాదు వరకు ప్రాకినట్లుంది. పార్టీ జిల్లాకమిటీ తరపున. అధ్యక్షుడు శ్రీ ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి చంద్రబాబుగారికి విజ్ఞప్తి పత్రం సమర్పించారట. అందులో నలుగురు ఎమ్మెల్యేలపై కుమ్మక్కుగా అవినీతి ఆరోపణలు గుప్పించారట 11 తేది ముఖ్యమంత్రి జిల్లాపర్యటన తర్వాత వీటివిషయం విచారణ జరుపుతామని బాబుగారు చెప్పారట.

మొత్తానికి జిల్లా తెలుగుదేశం రాజకీయాలు రోతరోతగా, రొచ్చురొచ్చుగా తయారౌతున్నాయి. జిల్లా నంతటిని కదుపుచేస్తూ త్రమ్ముకుంటే ఒక్క ఎమ్మెల్యేలోను కదలికలేదు; పి.డబ్ల్యుడి ఇంజనీర్ల బదలీకే ప్రజాసేవ అనుకునే దౌర్భాగ్యస్థితిలో వున్నారు మన ప్రజాప్రతినిధులు. ★



బుక్ చేసుకొన్న వెంటనే
రెడీ స్టాకునుండి
డెలివరీ ఇవ్వగలము
సేల్స్ & సర్వీస్
సాయినాథ & కో.,
ట్రంకురోడ్డు-నెల్లూరు.
Phone : 5078
టెలివిజన్లలో మేటి

కనుపర్తిపాడు - భూముల ప్రకటన

నెల్లూరుజిల్లా, కనుపర్తిపాడు గ్రామం, ఊరికి పడమర శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయందగ్గర, సమష్టిగవున్న సుమారు 240 ఎకరాల బీడు భూమిని పంపకం చేయదలచినాము. సదరు భూమిలో కొనుగోలు చేసిన వారు వారి డాక్యుమెంటు పత్రములతోటి 20-10-86 తేది లోగా

కనుపర్తిపాడు గ్రామ కాపురస్తులు

పల్లంరెడ్డి సుబ్బారెడ్డి, పల్లంరెడ్డి రామిరెడ్డి, కాటంరెడ్డి బుజ్జిరెడ్డి

గారలను కలుసుకోవలసినదిగా కోరుచున్నాము.

గృహిణులకు శుభవార్త!

కేవలం సభాసరి రు. 4/-ల ఖర్చుతో నెల్లూరులోని 250 పాపులరైన షాపుల్లో మీ కుటుంబ మునకు కావలసిన ఏ వస్తువులైనా 5% నుంచి 25% డిస్కౌంటుతో కొనుగోలుచేయండి మీ ఫ్రిజ్ టీవీ, రేడియోలు, గ్రైండర్లు మొ॥ గృహోపకరణములు కొనదలచిన, అమ్మదలచిన మాతో సంప్రదించండి బంగారువస్తువులపై సవరకు రు. 40/-డిస్కౌంటు పాపులర్ షాపు అయిన శ్రీ కొప్పర్తి సుబ్రహ్మణ్యం అంగడియందు లభించును.

డి. సుజాత B. A., డివిజన్ మేనేజరు.

సూర్య ఫెసిలిటీ క్లబ్ (రిజిస్టర్డ్ నం. 221)

16/17/1, రాజస్థాన్ ఎస్పోరియం ఎదురుగా మేడమీద-ట్రంకురోడ్డు, నెల్లూరు

కారు డ్రైవింగ్, మెకానిజంనేర్పి లైసెన్సుకూడ ఇప్పించబడును.

పినాకిని తీరం

"కమ్మజన సంఘం"- ఆక్షేపించగలమా?

నెల్లూరులో కమ్మజన సంఘమని ఒకటి కొత్తగా వెలిసిందట పూరూరు తిరుగుతూ సంఘాన్ని పటిష్ఠంచేస్తూ విరాళాలు సేకరిస్తున్నారట. దాని ఆశయాలేమిటో, దాని నిర్వాహకులెవరో నాకు ఖచ్చితంగా తెలియదు. ఒక మిత్రుడు చెప్పినదానినిబట్టి ఎవరో వెంకటరామయ్య, సుబ్బారాయుడు, అన్నయ్యచౌదరి ప్రభృతులట దీనిని ఆర్గనైజ్ చేస్తున్నది. ఆశయమేమిటోగాని తమకులంలో వున్నతపదవులకు వచ్చిన వారికి అభినందన సన్మానాలు జరపడం వారి కార్యక్రమంలో ప్రధానాంశంగా వున్నట్లున్నదని ఆ మిత్రుడన్నాడు, ఇప్పటికి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన శ్రీ కె. వి. రమణయ్యను సన్మానించారట. పాల ఉత్పత్తిదార్ల సంఘం అధ్యక్షుడు శ్రీ ముప్పవరపు గోపాలకృష్ణయ్యచౌదరిని సన్మానించారో, లేక సన్మానించబోతారోనట. ఇవన్నీ విన్నవేగాని స్వయంగా తెలిసికొన్నవి కావు. ఒక సందేహం-ఏ సంఘమన్నా దాని ఆధ్వర్యంలో సన్మానమనేది ఒకటి జరుగుతుంటే పత్రికలకు ఆహ్వానంవచ్చి వుండదా అని?

మరొక కులసంఘం వెలసినందుకు విచారించడంతప్ప; కమ్మవారు తమకుగా ఒక సంఘాన్ని ఏర్పాటుచేసుకున్నందుకు వారినిమాత్రం ఎట్లా ఆక్షేపించగలం? అసలు వారు ఇప్పటికగాక మరెప్పుడు ఏర్పాటు చేసుకోగలుగుతారు? అన్ని కులాలకు సంఘాలున్నాయి మొన్ననే వైశ్యమహాసభ వైభవంగా జరిగింది; కాంగ్రెస్ నాయకుడు శ్రీ కొంజేటి రోశయ్యకూడా పాల్గొన్నాడు. అంతకు ముందు జిల్లా రెడ్డిజనమహాసభ జరిగింది; డాక్టర్ బెజవాడగోపాలరెడ్డిగారివంటికుల-మత- భాషాతత్వాలకు అతీతులైన పెద్దలుకూడా పాల్గొన్నారు; ఆ కులంవారికే ప్రత్యేకంగా ఒక హాస్టలు నిర్మాణమవుతున్నది. బలిజ సంఘం, గౌడ సంఘం, వెలమ సంఘం, బ్రాహ్మణ సంఘం యాదవ సంఘం.... ఒక్కటేమిటి అన్నికులాలకు ఈనాడు ప్రత్యేక ప్రత్యేకంగా సంఘాలున్నాయి. వీటన్నిటిలో వున్నవారు కులతత్వ వాదులు కాదు; కుల మత వర్గ ప్రాంతీయ తత్వాలను తెగనాడే "విశాల దృక్పథం" గలవారే, ఇన్ని కులాలకు సంఘాలుండి అవి నగర్వంగా, నజావుగా చెలామణి అవుతుండగా, అధికారంలోవున్న కమ్మజనం ఒక సంఘాన్ని ఏర్పాటుచేసుకోవడంలోగాని, వున్నత పదవులకు వచ్చిన తమ కులస్తులను సన్మానించుకోవడంలో గాని అసహజత్వం, అసంమంజసత్వం ఏముంది? ఈ కులసంఘాలవిషయంలో ప్రతిఒక్కరు దొంగకు తేలుకుట్టినట్టు నోరు మూసుకొని వుండవలసిందేగాని ఒకర్ని ఇంకొకరు వ్రేలెత్తిచూపేస్థితిలో లేరగదా!

కులతత్వం ఈనాటిదికాదు; రాజకీయాలలో, ఎన్నికలలో పుట్టిన ఒక అంటువ్యాధి. కులాను కనపడకుండా చేశారు; మతాన్ని మాయంచేశారు, కాని ఈ కులమహమ్మారిని నిలవులోతున పాతిపెట్టగలిగినవారలేరే? వేదికపై పుత న్యాపాల్లో ప్రబోధంగా తప్ప, నిత్యజీవితాచరణలో కులాతీ ధోరణి గోచరించదే? దేశాన్ని, జనాన్ని పట్టి పీడిస్తున్న పిశాచాలు కని ఇది! ఎన్నికలలో ఏ నియోజకవర్గంలో ఏ కులం జనాభా ఎక్కువగా వుంటే ఆ కులంవారికి పార్టీ టిక్కెట్టు; అధికారంలో ఏ కులంవారు వుంటే ఆ కులం వారికి ప్రాపు; అధికారి ఏ కులంవారైతే ఆ కులం వారికే పనుల్లో మొదటి పద్దైన.. పూర్వం అనవాళ్ళ పేరుకొనన కుల సంకేతం వుండేదికాదు; ఇప్పుడు అవిధంగా పెట్టుకోకపోవడం అనాగరికం!-వ్యాపార సంస్థలకు సైతం కుల నామధేయాలే... ఈ విధంగా కులతత్వం క్రమంగా మన రక్తంలోనే జీర్ణించి పోతున్నదా అనిపిస్తుంది.

కులతత్వ నిర్మూలనకు వర్ణాంతర వివాహాలు వుత్తమ మార్గమని మనపెద్దల సిద్ధాంతం. కులాంతర వివాహం చేసుకుంటే ప్రభుత్వంకూడా పారితోషికాలిస్తున్నది అయినా కులతత్వంలో మాత్రం మార్పులేదు వర్ణాంతర వివాహాలు చేసుకొంటున్నారు; కాని అయ్యగారి కులాభిమానం అయ్యగారిదే! అమ్మగారి కులాభిమానంఅమ్మగారిదే. తమపిల్లల వివాహాదివిషయాల్లో ఎవరికులంపట్లవారిమొగ్గువుంటుందిగాని. కేవలం కులాంతర వివాహాలవల్లదృక్పథం విశాలంకావడంలేదు.శాసన సభ్యులుగానో, లేక రాజకీయ ముఖ్యులుగా వుండేవారిలోనో చాలమందికి తెలుసు - ఒక ముఖ్యమంత్రిగారి ఇల్లు రెండు క్యాంపులుగా వుండేది-అయ్యగారి దగ్గర ఒక కులంవారు, అమ్మగారివద్ద ఇంకోకులంవారు మూగివుంటేవారు. ఇంకో ముఖ్యమంత్రి వుండేవాడు; ఆయన పెరిగిన వాతావరణము, ఆయన అనుబంధాలు వేరు: కాని ఆయన పదవిత్తలను ఇచ్చి పుచ్చుకున్నదిమాత్రం తన స్వంతకులంలోనే! వర్ణాంతర వివాహాలలో హరిజన యువకుడ్ని అగ్రకులాలవారు చేసుకోవడంగాని, అగ్రకులాల యువతిని హరిజనుడు చేసుకోవడంగాని అసలుసిసలు ఆదర్శ వివాహమవుతుంది. కాని వారికి పుట్టే పిల్లలకు తమ తండ్రి కులమో, తల్లికులమో చెప్పుకోవాలంటే అభిజాత్యం! దీన్ని ఏమనాలో చెప్పండి?

కులతత్వం కొత్తగా పుట్టింది కాకపోయినా, ఇప్పటివలె ఇంతగా గుర్తలిప్పి సిగ్గువిడిచి వీధిలో ఎప్పుడూ నడవలేదు. నేను ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును నిందించను; కాని ఆ మహానుభావుడి హయాంలోనే కులతత్వం ప్రకోపించి అవధులుదాటిందని చెప్పడం సత్యదూరంకాదు. ఇప్పటివలె ప్రధానమైన ఈ రెండుకులాలు రాష్ట్రవ్యాప్తంగా ఇంత ప్రత్యక్షంగా చీలిపోయిందిలేదేమో ననిపిస్తుంది. ఆ రెండుకులాల మధ్య చిచ్చురగుల్కొవడం చాలదని, రిజర్వేషన్ల పేరుతో అన్ని కులాల మధ్య ద్వేషాగ్ని రగుల్కొల్పాడు శ్రీ రామారావు. కులతత్వమనేది ఎంతదూరం పోయిందంటే కులాన్ని వర్గాన్ని తెలిపే దానికి రెండు సంకేత పదాలు వ్యాప్తిలో వున్నాయట ఒకటి ఎస్ సి..-మామూలుగా అయితే దీని అర్థం షెడ్యూల్డు కాస్ట్ అని. అంటే హరిజనులు ఇప్పుడు వాడబడుతున్న ది ఆ అర్థంలో కాదట- సేం కాస్ట్ (Same Caste) అనే దానికి సంకేతమట! అట్లనే బి.సి.-అది కూడా బ్యాక్‌వర్డ్ క్లాస్ (వెనుకబడిన తరగతులు) క్రింద ఉపయోగింపబడటం

-కొరవ 8 వ పేజీలో

జమ్మోతీరాజు

అనుక్షణం కలవరం!

ఏ క్షణంలో ఏ దుర్వార్త వినవలసివస్తుందోనని భారత జాతికి అనుక్షణం కలవరమైపోతున్నది; అదే ఆలాపనగా వుంటున్నది. శిక్కు ఉగ్రవాదుల హత్యాకాండ ఇట్టనే కొనసాగవలసిందేనా? వారి అత్యాచారాలకు అదుపు ఆజ్ఞ లేదా? ప్రియతములైన మన నాయకుల, అమాయక ప్రజల ప్రాణాలను రక్షించుకోలేని నిస్సహాయ స్థితిలో మనం వున్నామా? మన ఇంటెలిజెన్స్ శాఖ, ప్రత్యేక రక్షణ దళాలు పరమదండగేనా? పరిస్థితి తలచుకుంటే గుండె నీరైపోతున్నది!

గాంధీజీ జయంతిరోజు, శాంత్యహింసలకు సర్వమత సహనానికి ప్రాణత్యాగంచేసిన మహాత్ముని సమాధి సన్నిధిలో ప్రధాని రాజీవ్ గాంధీమీద కాల్పులా? ఆయన తల్లినే కాక ఆయన్నుకూడా పొట్టనపెట్టుకోడానికి ప్రయత్నమా? పంజాబులో శాంతిభద్రతలు కాపాడడానికి, ఉగ్రవాదులనుండి అమాయకుల ప్రాణాలు రక్షించడానికి ప్రత్యేకంగా నియమించబడిన పోలీస్ ప్రధానాధికారి రిబెరోను తుదముట్టించడానికి జలంధర్‌లో అనుమతిలేనిదే చీమ సైతం ప్రవేశించడానికి వీలులేని రక్షిత ప్రదేశంలో ప్రొద్దుపొడిచీ పొడవకముందే ప్రయత్నమా? పంజాబులో ప్రతినిత్యం ఎక్కడో ఒకచోట ఒకరో ఇద్దరో హతంగావించబడుతున్నారు; హతులలో కాంగ్రెస్, కమ్యూనిస్టు, బి. జె. పి.... వగైరా పార్టీలకు చెందినవారు, ఆ పార్టీ అభిమానులు వున్నారు. చిన్నమొదలు పెద్దవరకు ప్రభుత్వోద్యోగులు, ముఖ్యంగా పోలీస్ అధికార్లు నిట్టనిలువున పిట్టలవలె చంపబడుతున్నారు. ఉగ్రవాదులను ఏరిపారేస్తున్నామంటున్నారు; ప్రక్కనే వారి కాల్పులకు నిత్యం ఎందరో నేలకొరుగుతున్నారు!

పంజాబ్ పరిస్థితిలో మార్పులేదనికాదు; ఉగ్రవాదాన్ని అణచడానికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు తగినచర్యలు తీసుకోవడంలేదనికాదు; ముఖ్యులకు అవసరమైన రక్షణ కల్పించబడడంలేదనికాదు.. కాని ఎన్నిచర్యలు తీసుకోబడుతున్నా, ఎన్ని మార్పులు గావింపబడుతున్నా, ఎందరి బాధ్యతలు మార్చబడుతున్నా శిక్కు ఉగ్రవాదులు తాము చంపదలచుకున్నవారిని దేశంలో ఎక్కడున్నా చెప్పిచెప్పి చంపగలుగుతున్నారు.

ఎంత కట్టుదిట్టమైన భద్రతాచర్యలు తీసుకున్నా శిక్కు వుగ్రవాదుల హత్యాకాండ కొనసాగుతున్నదంటే, వ్రేళ్ళమీద లెక్కించదగిన ఆ హంతకులు ఇంత పెద్ద ప్రభుత్వాన్ని తొడకట్టి సవాల్ చేస్తున్నారనే అనుకోవాలి; దాని శక్తిసామర్థ్యాలకు పరీక్ష పెడుతున్నారనే భావించాలి! వారికి శిక్షణ పాకిస్థానలో జరుగుతుండవచ్చు, కాని వారి కార్యకలాపాలకు దేశంలోకూడా ఎక్కడో బలం చిక్కుతున్నది. ఎవరి అండో దొరుకుతున్నది; ఎవరి సహాయ సహకారాలో లభ్యమవుతున్నవి. వారికి సహకరిస్తున్నవారు, వారికార్యకలాపాలకు దోహదం కల్పిస్తున్నవారు ఖలిస్థాన వాదులు కాదు; దాని వ్యతిరేకులమని చెప్పుకుంటున్నవారే దేశసమగ్రతను కోరుకుంటున్నట్లు ప్రకటించుకుంటున్నవారే, మన హితులుగా ఆంతరంగికులుగా మసలుతున్నవారుగానే వుండాలి. అటువంటివారు రాజకీయవాదులు కావచ్చు, వున్నతాధికార్లు కావచ్చు, భద్రతాదళానికి చెందినవారు కావచ్చు, పోలిస్‌శాఖలో చోటుచేసుకున్న ద్రోహులు కావచ్చు. అటువంటివారిని మన ఇంటెలిజెన్స్‌శాఖ పసికట్టలేక పోయినందువల్ల; ప్రజలు సహకరించనందువల్లనే వుగ్రవాదుల ఆటలు సాగుతున్నాయి. మన ఇంటెలిజెన్స్‌శాఖ సమర్థవంతమైనదైతే, శిక్కు వుగ్రవాదం ఈపాటికి అదుపులోకి వచ్చివుండాలి; ఇందిరాగాంధీ మొదలు జనరల్ వైద్య వరకు కొన్ని వందల వేల విలువైన ప్రాణాలు కాపాడబడివుండాలి!

రాజీవ్‌గాంధీమీద హత్యాప్రయత్నం జరిగినతర్వాత కఠినమైన భద్రతాఏర్పాట్లకు ఆలోచన జరుగుతున్నది. అవైనా సక్రమంగా అమలుజరిగి సత్ఫలితాలివ్వాలని ఆశిద్దాం. పీటికితోడు పంజాబులో అకాలీదళ్ ప్రభుత్వంగాని, బాదల్ వర్గ కార్యకలాపాలుగాని వుగ్రవాదులను అణచడంలో ప్రతిబంధకంగాలేవా అనే సమస్యకూడా పరిశీలించతగివుంటుంది ఏమైనా శిక్కు వుగ్రవాదుల హత్యాకాండను జాతి ఒక్కటై ఎదుర్కోవాలి: దాన్ని తుదముట్టించాలి. లేకుంటే దేశభద్రత, సమగ్రత ప్రమాదంలో పడిపోతాం.!

జమీన్ రైతు

9 10 1936

జవహర్లాల్ గారు నెల్లూరు వస్తున్నారు

అక్టోబరు 18 తేది ఆదివారం 7½ గం॥కు మద్రాసునుండి గ్రాండు ట్రంకు ఎక్స్‌ప్రెస్‌లో బైలుదేరెదరు.

తే 18 ది

నాయుడుపేటలో ఉ. 10½ గం॥కు సభ. వెంకటగిరిలో ఉ. 11½ గం॥కు సభ. భోజనం, విశ్రాంతి. గూడూరులో మ॥ 3 గం॥కు సభ. నెల్లూరులో సా. 4½ గం॥కు సభ. బుచ్చిరెడ్డిపాళెంలో సా. 6 గం॥కు సభ. అల్లూరులో రా. 7½ గం॥కు సభ. కావలిలో రా 8½ గం॥కు సభ. భోజనం, విశ్రాంతి.

నెల్లూరు : ఇన్స్‌పెక్టర్ పై కేసు

6 తేదిన ఎస్ ఐ టి ఆర్టీను వతను ఎక్స్‌ప్రెస్ బండిలో పోవుచుండిన జవహర్‌లాల్‌గారిని చూచుటకు ప్లాట్‌ఫారము టిక్కట్ కొని పోవుచుండగా పోలీసువారు అడ్డగించిరనియు. అందుకు కారకుడు సబ్ ఇన్స్‌పెక్టర్ అరెస్ట్ చేయించి సాయంత్రం 6 గం॥ వరకు లాకప్‌లో యుంచెననియు, తన్ను అనంబద్ధముగా మాట్లాడి, తనపై న్యూసెన్సు కేసు పెట్టించెనని సబ్ ఇన్స్‌పెక్టర్‌పై క్రిమినల్ కేసు ధటర్జిగారు కోర్టులో దాఖలుచేసిరి.

50 ఏళ్ల క్రితం ఈవారం

నెల్లూరు వార్తలు

నెల్లూరు మునసబుకోర్టులో 7 తేది రాత్రి దొంగలుబడ్డారు; సొత్తు లు పోలేదు.

కుట్టకేసు విచారించినది ఈ డిప్యూటీ బలరామిరెడ్డిగారు. నవంబరు 18 తేది విచారించెదరు.

కాలేజి విద్యార్థులు (వి ఆర్ కాలేజి) 2 తేది గాంధీ జయంతినాడు సమ్మెచేసినందుకు ప్రతి విద్యార్థికి 7 తేది లోపల స్కూళ్ళ జీతాలు కట్టగలరని మిషతో హెచ్చు జుల్మానాలు విధించిరట.

సుభాసు చంద్రబోసు

సుభాసుచంద్రబోసుగారి ఆరోగ్యమును గురించి హోంమెంబరుగారు తెల్పిరి

బోసుగారు 7 పౌనులు తగ్గి మధ్యాహ్నం వేళలందు కొంత ఉష్ణత ఉంటున్నది వైద్యుల పలవన్నంత వరకును కర్సియాంగ్ వంటే వారిని వుంచుటకు మరల వైద్యపరీక్ష జరుగుటకు ఏర్పాటులు జరుగుచున్నవి. అందుకుగాను బహుశ వారిని డార్జిలింగుకు గాని, కలకత్తాకుగాని తీసుకొని రావలసియుండును.

చెరువులు కాపాడనే చేతకాదు-ప్రాజెక్టుల గతి ఏమౌతుందో!

నెల్లూరు, కోవూరు తాలూకాలకు ప్రాణప్రదమైన కనిగిరి, సర్వేపల్లి రిజర్వాయర్లు. నెల్లూరు చెరువును కాపాడడంలో అధికారులు విఫలమౌతున్న తీరు చూస్తే కడుపు మండుతూంది. మూడు చెరువుల్లో మొలలోతుకుపైగా బురదపేరుకొనిపోయివుంది. అందువల్లే ఒకటికి రెండుసార్లు చెరువులు నిండనిదే ఆయకట్టు పొలాలలో ఒక్క పైరుకుకూడా నీళ్ళు అందడంలేదు. బురద తొలగించడమే జరిగితే, రెండు పంటలకు పుష్కలంగా, కొరతలేకుండా నీళ్ళు దొరుకుతాయి; ఇంజనీర్ల నిర్లక్ష్యం దృష్ట్యా నీళ్ళుకొనుక్కోవలసినదుర్గతి రైతులకు తప్పుతుంది.

ఈ చెరువుల కట్టలు, కలుజులు, తూములు, పారదల కాల్వలు అధ్వాన్నమైపోయివున్నాయి. సర్వేపల్లి చెరువు కట్టయితే, క్యాన్సర్ తగిలిన రోగిలాక్షీణించిపోతూంది. కట్టలు బలహీనంకావడంతో నీళ్ల పూర్తిగా నింపలేకపోతున్నారు తూములు సరిగా లేకపోవడంతో పారుదల కాల్వలకు నీళ్లెక్కడంలేదు; ఎక్కిన నీళ్ళుకూడా కాల్వల్లో పూడికవల్ల ఆయకట్టు చివరి ప్రాంతాలకు సరిగా చేరడంలేదు.

ఎప్పుడో, ట్రాక్టర్లుకూడా లేని పురాతన కాలంలో, రాజులు నిర్మించి, నిర్వహించిన చెరువులనే మన పిడబ్ల్యుడి అధికారులు కాపాడలేక పోతున్నారే. రేపు తెలుగుగంగ, సోమశిల పూర్తయితే ఈ చేతకాని ఇంజనీర్లు ఏమిచేస్తారో? సర్వేపల్లి చెరువుకట్టపై నిలబడితే, ఈ ప్రజానాయకులు, అధికార్లనుండి భగవంతుడు మనచెరువుకు విముక్తి కల్పిస్తాడా అనిపిస్తుంది.

-ఈపూరు వెంకురెడ్డి
గడ్డూరువారిపాలెం

రొయ్యల కాల్వ కట్టలు కాపాడండి

చిట్టమూరు మండలంలో రొయ్యల కాల్వకు పక్కవన్నివపుడల్లా ఈశ్వరవాక, కోతలగుంట ఆకేటిపాడు, చిట్టమూరు గ్రామాలు ముంపుకు గురౌతున్నాయి. కొండాపురం ఆనకట్టనుండి పెళ్ళకూరువరకు రొయ్యల కాల్వకు కరకట్టలు కడితే ఈ ప్రమాదాన్ని నివారించవచ్చు రొయ్యలకాల్వనుండి చిట్టమూరు చెరువుకు పోతున్న కాల్వకు, మల్లాం చెరువు కాలువకు హెడ్‌స్లూయిస్ లేనందువల్ల పొర్లుకట్టలు తెగి, కరకట్టలకు నష్టం జరుగుతూంది. చుట్టు ప్రక్కల పొలాలు ఇసుక మేటలతో నిండిపోతున్నాయి దీనివల్ల రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.

జనవాణి

ఇరిగేషన అధికారులు తక్షణం రొయ్యలకాలువకు పొర్లుకట్టలు నిర్మించి మల్లాం, చిట్టమూరు చెరువు కాలువలకు హెడ్‌స్లూయిస్ ఏర్పాటుచేయాలని కోరుతున్నాను

-మేనకూరు మురళీధర్‌రెడ్డి
వైస్‌ప్రెసిడెంట్,
జిల్లా యూత్ కాంగ్రెస్ కమిటీ
ఈశ్వరవాక

కరువురోజుల్లోనూ కరెంటు ఇక్కట్లా?


జిల్లాలో కరవుతో రైతాంగం విలవిలలాడిపోతూంది. చెరువులు, కాలువలు

–తరువ 10 వ పేజీలో

ఇండియాలో అత్యధికంగా అమ్మబడుచున్న టివి

Crown TV

Based on NEC (Japan) Technology)



CORONA SUPER 20"
SALES & SERVICE

అథరైజ్డ్ డీలర్లు : Phone: 5428

స్టీరియో సౌండ్స్

(ఇండియన్ బ్యాంకు ఎదురుగా)

ట్రంకురోడ్డు :.: నెల్లూరు 524 001

అనధికారం డీలర్ల వద్ద కొని టివి కొని మోసపోవద్దు.

మూడు సాహిత్య సభలు

మరుపూరువారి అభినందన సంచిక

కళాప్రపూర్ణ మరుపూరు కోదండ రామిరెడ్డి సహస్రమాసోత్సవం అయిన సందర్భంగా అభినందన సంచిక సభ రఘునాథ 3 తేదీ టౌనుహాలులో జరిగింది. సభకు చైతన్యభారతి ఇంజనీరింగ్ కాలేజీవ్యవస్థాపకులు,కవి, డాక్టర్ ఉండేల మాలకొండారెడ్డి అధ్యక్షత వహించారు. వ్యాసాన సమాజం కార్యదర్శి శ్రీ అగస్త్యరెడ్డి వెంకరెడ్డి స్వాగతించారు. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అభినందన సంచికను ఆవిష్కరించి, శ్రీ మరుపూరు కోదండరామిరెడ్డికి అన్నదిన కుబారాం వంటి తెలియజేశారు. ఆయన 1,116 మాసాలు జీవిస్తారని, నెల్లూరు భాషలో గొప్పతనం తియ్యదనం ఆయన గ్రంథాలలో కనిపిస్తుందని అన్నారు; ఆయనను వచన తిక్కనగా అభివర్ణించారు.

శ్రీ గునుపాటి ఆదిశేషారెడ్డి శ్రీ మరుపూరువారిని సన్మానించారు. వేదసంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. ఎస్ రామానుజాచార్యులు మాట్లాడారు. శ్రీ మరుపూరు కోదండరామిరెడ్డి సభకు కృతజ్ఞతలు తెలియజేసారు. అడ్వకేట్ శ్రీ పి. వి. రమణారెడ్డి వందనాలుచెప్పారు.

"కవితాకల్పకం" ఆవిష్కరణ

వర్ధమానసమాజం ఆధ్వర్యాన డాక్టర్ ఉండేల మాలకొండారెడ్డి రచించిన 'కవితాకల్పకం' గ్రంథావిష్కరణ సభ టౌన్‌హాల్లో 4 తేది జరిగింది. సభను డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షించారు. శ్రీ అగస్త్యరెడ్డి వెంకరెడ్డి స్వాగతించారు.

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు ఉండేలవారిని సన్మానిస్తూ, వంద సంవత్సరాల క్రితం వి.వి 'కవితాకల్పకం' రూపంలో ఉండేల ఈనాడు గ్రంథులను సమర్పించారని; ఆ చిన్నవయస్సులోనే కవిత్వం వ్రాయడం అసాధారణ విషయమని, కేవలయస్సులో ఇంత



'కవితాకల్పకం' రచయిత కవి- ఇంజనీరు శ్రీ ఉండేల మాలకొండారెడ్డి

ప్రావీణ్యం సాధించినవారు అరుదని అన్నారు ఉద్యోగం చేస్తూ సారస్వత సేవ చేయడం కూడా దొలకష్టం. డాక్టర్ ఉండేల మాలకొండారెడ్డి చిన్నవయస్సులో వ్రాసిన కవిత్వాన్ని చూచి జాషువా లాంటి మహాకవులే ఆశ్చర్యపోయారు అన్నారు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి.

శ్రీ మరుపూరు మాట్లాడుతూ డాక్టర్ ఉండేల మాలకొండరెడ్డి మినస్టు గారి ముందే కవిత్వం వ్రాసారు. ఆయన కవితా విహంగం కలిగిరిలో ప్రారంభమై అల్లారుముద్దుగా రెక్కలువిప్పి నాట్యంచేసింది. విదేశాలకు వెళ్లివచ్చినా ఆయన కవిత్వం మానలేదు. సంస్కృతం తెలియకుండా, గురువు లేకుండా కవిత్వం వ్రాసారు వినయం, విధేయత ఆయనలోని ప్రత్యేకత. 'చైతన్యభారతి' ఇంజనీరింగ్ కాలేజీని స్థాపించి, అభివృద్ధిచేశారు. 'చిత్రగుప్త' పత్రికలో ఆరోజుల్లోనే ఉండేల మాలకొండారెడ్డి, కవికోకిల దువ్వూరి రామిరెడ్డికి వారసుడని వ్రాశారు అన్నారు.

ఈనాటి భావకవుల్లో ఆనాటి భావకవుల్లా కవిత్వం చెప్పగల్గిన వారిలో మొదటివారు డాక్టర్ ఉండేల మాలకొండారెడ్డి అన్నారు శ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు.

డాక్టర్ ఉండేల తన ఉపన్యాసంలో- ఆనాడు ఆవేశంతో నేతాజీ, వివేకానందుడు వ్రాసాను. తర్వాత ఆకోరికతో క్రాంతిపత్రాలు, మొగిలిరేకులు, ఒడిసెలరాళ్ళు వ్రాసాను. వాటిల్లోని ప్రతి ఖండికకూ నా జీవితానికి దగ్గర సంబంధం వుంది. చిన్నతనంలో గోడలమీద పద్యాలు వ్రాసేవాడిని. ఎంతోమంది చదివేవారు, ఇతరులు కవిత్వాన్ని ఆదరించేవారు కరువైనారు. అప్పటికప్పుడే నమస్కారం చేసేవాణ్ణి. నేను వ్రాసిన 'నేతాజీ' చదివి ప్రేరేపితుడై తానుకవిత్వం వ్రాస్తున్నాను అన్నారు సహజకవి.

-కొరవ 11 వ పేజీలో

★ "వచన తిక్కన శ్రీ మరుపూరు"
- గోపాలరెడ్డిగారి బిరుదు

★ "ప్రతిఖండికకు నా జీవితానికి దగ్గర సంబంధం వుంది"
-కవితాకల్పం-ఉండేల

★ "శ్రీనాధుని కవిత్వం కమనీయం రమణీయం చిరస్మరణీయం"
-వెంకటశివయ్య

రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ అంటే ఆ రోజుల్లో ఎంత హోదా!

సెలవుమీద గ్రామానికి వెళ్ళినప్పుడల్లా మా పెదనాయనగారు 'ఉద్యోగము చేస్తే, రెవిన్యూ డిపార్టుమెంటులోనే చెయ్యాలిగాని నీ సెక్రటేరియట్ ఉద్యోగంలో యేముంది? రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగానికే యెక్కువ హోదా. అటువంటి హోదాగల ఉద్యోగమెందుకు చేయకూడదు'? అని అంటూ వుండేవారు. నాకూ నిజమే అనిపించి మా పెద్దల కోరికను తీర్చాలన్న ఉద్దేశంతో వెంటనే రెవిన్యూ పరీక్షలన్నీ చదివి, వాటిలో ఉత్తీర్ణుడనయ్యాను. రెవిన్యూబోర్డువారు సర్వే ట్రయినింగుకుగాను నన్ను ఉత్తర ఆర్కాట్ జిల్లాలోని ఆర్కాట్‌కు పంపారు. ఆర్కాట్‌లోని భోజనహోటళ్ళలో కొబ్బరినూనె వాడుతూవుండేవారు. కొబ్బరినూనెతో తయారు చేయబడిన వంటలు మాలో కొందరికి సరిపడక ఆరోగ్యం దెబ్బతిన్నది. ఆఖరికి ఎలాగో ట్రయినింగు పూర్తిచేసి రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగానికి అర్హుణ్ణయ్యాను రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ట్రయినింగుకుగాను కృష్ణాజిల్లా కలెక్టర్ గారికి నాపేరు పంపారు. వారు విజయవాడ దగ్గర కొండపల్లెకు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌గా నన్ను వేశారు. అప్పుడు కొండపల్లెలో ప్లేగ్ వ్యాధి ప్రబలి వుంది. ఊరంతా దరిద్రంగా నిర్మానుష్యమయింది. అక్కడ ఒకేఒక హోటల్ ఉండేది అందులో భోజనం చేస్తూ సత్రంలో బసచేస్తూ వుండేవాణ్ణి ఆ హోటల్లో కూరలన్నీ దోసకాయమయమే. దోసకాయ పచ్చడి, దోసకాయ పులుసు అంతా దోసకాయమయం! ఆ భోజనమూ, అక్కడి పరిస్థితులూ సరిపడనందున, వెంటనే జిల్లాకలెక్టర్ శ్రీ అబ్దుల్‌ఖాదర్

అధికారి అనుభవాలు

• • •

దరిమడుగు రామయ్య
(రిటైర్డ్ డిప్యూటీ సెక్రెటరి)

గారిని చూచి వారి అనుమతి తీసికొని సెలవుమీద వెళ్ళి, సెలవుల్లో మద్రాసులో ఉంటూ, నెల్లూరుజిల్లాకు మార్చవలసిందని రెవిన్యూబోర్డువారికి ఒక దరఖాస్తు పెట్టుకొన్నాను. నా కోరికను మన్నించి నన్ను నెల్లూరు జిల్లాకు మార్చిరి. అప్పుడు నెల్లూరు జిల్లా కలెక్టరాఫీసులో శ్రీ మన్నాధరావునాయుడుగారు హుజూర్ శిరస్తాదార్‌గా వుండేవారు వారిని కలిసి

-కొరవ 11 వ పేజీలో

నిర్మల

వెజిటేరియన్ హోటల్

174 గోవిందప్పనాయకన్ స్ట్రీట్-మద్రాస్.

12-10-86 తేది

ప్రథమ వార్షికోత్సవం

విజయదశమికి సంవత్సరం నిండిన శుభసమయంలో మమ్మాదరించిన ఖాతాదారులకు శ్రేయోభిలాషులకు స్నేహితులకు మా కృతజ్ఞతాభివందనములు

భవదీయులు
కోడూరు మధుసూదనరెడ్డి
పోలంరెడ్డి రఘునాథరెడ్డి

a limited quantity of
Kelvinator
REFRIGERATORS
are available at a very
SPECIAL DISCOUNT



Sales & Service
SAINATHAN & COMPANY
Trunk Road, Nellore.
Phone : 5078

జిల్లాలో చేపల పెంపకంపై మోజు

బ్రిటీషు, అమెరికా నిపుణులు వచ్చిపోయారు!

జిల్లాలో చేపల పెంపకం అభివృద్ధికి గల అవకాశాలు పూర్తిగా పరిశీలించడానికి, మత్స్యశాఖ పెద్దప్రయత్నమే చేస్తున్నట్లుంది: ఈమధ్య రెండుదేశాలకు చెందిన నిపుణులను రప్పించి కోస్తా గ్రామాలన్నింటినీ త్రిప్పారు.

కొళ్ళఫారాలు రెండు మూడేళ్ళనతల మున్నుకూలి పోవడంతో రైతుల దృష్టి చేపల పెంపకం వైపుకు మళ్ళుతూంది. ఈ ఒక్క సంవత్సరమే దాదాపు రెండు మూడు వందల ఎకరాలలో చేపల పెంపకం ప్రారంభమౌతుంది. అల్లీపురం రోడ్డుకో ఇదివరకు కోళ్ళఫారాలు నిర్మించినవే ఇప్పుడు చేపల కోనేరు దర్శన మిస్తున్నాయి. సామంతు గోపాలరెడ్డి వంటి బడారైతులు, ఈదూరు ప్రసాద్ చౌదరికంటి అదృష్టశాలురైన వ్యాపారస్తుల దృష్టికూడా ఇటువైపే మళ్ళడంతో, జిల్లాలో చేపల కోనేర్లు వేలంవెర్రిగా ఉద్భవిస్తున్నాయి.

నిజానికి ఈ మోజును ధనాకర్షణకన్నా, సేద్యంపై క్రమక్రమంగా రైతులలో ప్రబలుతున్న నైరాశ్యం, విరక్తి ప్రధాన కారణమని కూడా అనుకోవచ్చు, కారణమేదైతేనేమి, మన రైతాంగంలో వ్యవసాయమంటే వరి నాట్లేకాదు, దాన్ని ఒకపరిశ్రమగా పెంపొందించుకోవచ్చన్న ఆలోచన కల్గుతూంది: ఇది హర్షణీయము, అభినందనీయమైన పరిణామం.

రైతులలో వస్తున్న ఈ మార్పుల కనుగుణంగా, ప్రభుత్వంకూడా చేపల పరిశ్రమాభివృద్ధికి ప్రయత్నం ప్రారంభించింది. నెల్లూరులో చేపల పెంపకానికి గల అవకాశాలు, మార్కెటింగ్ సదుపాయాలు అన్వేషించడానికి ఇటీవల బ్రిటీషు

జిల్లావార్తలు

నిపుణుల బృందం ఒకటి నెల్లూరు సందర్శించింది: జిల్లాలో అనువైన చోట, చేపల సేకరణ, అందుకవసరమైన శీతల గిడ్డంగులు, ప్యాకింగ్, ఎగుమతికై రవాణా తదితర ప్రాథమిక వసతులన్నీ కల్పించడం వీరి పర్యటనోద్దేశమట.

ఇదికాక, జిల్లాలో రొయ్యల పెంపకానికి, రొయ్యపిల్లల ఉత్పత్తి కేంద్రం స్థాపనకు అనువైనస్థలాలు సూచించడానికి ఒక అమెరికా నిపుణుడు నెల్లూరు వచ్చి పోయారు. కావలినుంచి దుగరాజపట్నం వరకు అనేక కోస్తాగ్రామాలు సందర్శించి తగుస్థలాలను అధికారులకు సూచించి వెళ్ళారట; ఇదిగాక, బలహీనవర్గాల వారికి ఉపాధి కల్పించేనిమిత్తం ఇక్కడి అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ బలరామదాస్ రూపొందించిన ఒక పథకం పరిశీలన నిమిత్తం ఢిల్లీబృందంఒకటి రానున్నదట.

అయితే వచ్చిపోయే నిపుణుల పర్యటన ఫలితాలు, చేపల పెంపకం చేపట్టిన రైతులకు లభిస్తున్నట్లులేదు. అధికారులు ఒక ప్రత్యేక అంశంపై నిపుణత్వం సాధించిన వ్యక్తులు జిల్లాకు వస్తున్నప్పుడు, వారి విజ్ఞానం మన రైతులకు ఉపకరించేవిధంగా సమాచారాన్ని సేకరించి పెట్టడమో, లేక రైతులతో సమావేశాలు ఏర్పాటుచేయడమో జరిగితే బాగుంటుంది

రాపూరు డిగ్రీకాలేజి ఎన్నికలు

రాపూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజి విద్యార్థి యూనియన్ ఎన్నికలు 25తేదీ జరిగాయి ప్రెసిడెంట్‌గా పఠాన్ జిలానీ ఖాన్ సెక్రటరీగా పి. నాపూర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా కె. వెంకటేశ్వర్లు, ఫైన్ఆర్ట్స్ సెక్రటరీగా కె. ప్రసాద్, గేమ్స్ సెక్రటరీగా శ్రీ సి. ప్రభుదాస్ ఎన్నికైనారు.

—కొరవ రవి కేజీలో

అరేటి కోటయ్య ఆర్టీసి పదవీ భోగానికి ఆయువు చెల్లినట్లేనా?

ఆర్టీసి ఛైర్మను అరేటికి ప్రకాశంజిల్లా నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురౌతోంది. గతనెల రాజధానిలో జరిగిన జిల్లాపార్టీ సలహా సమావేశాల్లో దేశం జిల్లా అధ్యక్షుడు శ్రీ గుత్తా వెంకటసుబ్బయ్య అంతా కొందరు శాసనసభ్యులు కోటయ్య పనితీరుపైన ముఖ్యమంత్రికి అనేక ఫిర్యాదు లందించినట్లు తెలిసింది జిల్లాలో పార్టీ ప్రయోజనాల్ని పరిరక్షించే విధంగాను, పార్టీ కార్యకర్తల్ని సంతుష్టిపరిచే విధంగాను శ్రీ కోటయ్య పనిచేయటం లేదని వీరి ఫిర్యాదట!

అయితే ముఖ్యమంత్రి రామారావు కూడా వీరి ఫిర్యాదుకు విలువయిచ్చినట్లే కన్పిస్తోంది. ఆగస్టుతో ఆర్టీసిలో కోటయ్య పదవీ పరిమితకాలం పూర్తయ్యింది. తిరిగికార్పొరేషన్‌లో ఆయన్ను కొనసాగించే ఫైలు మీద యింతవరకు ముఖ్యమంత్రి దస్కత్తు పడకపోవటాన్ని, జిల్లా గుత్తా వెంకటసుబ్బయ్య యిత్యాదులు తమ విజయంగా చలరేగ చేసుకొని చెప్పుకొంటున్నారు. పోతే రోడ్డురవాణాసంస్థ ఛైర్మను పదవికి జిల్లాలో నిత్యం ఒకరిపేరు ప్రచారం అవుతోంది. ఈసారి ఈ కుర్చీని కందుకూరు నియోజకవర్గంలో రెండుసార్లు నెలకొరిగిన వీరయోధుడు గుత్తాకు దక్కించేస్తారని ఒకవైపు తీవ్రప్రచారంవుంది. అయితే శ్రీ గుత్తా వ్యతిరేకులనుకనుక ముఖ్యమంత్రి ఈవిషయంలో ఆయన్ను మినహాయిస్తారని ఆయన వ్యతిరేకి వర్గంచెప్తోంది అలాగే కొండపిలో 'దేశం' అభ్యర్థిగా పరాజయం చవిచూసిన మెరుగోయిన మాలకొండయ్య ఈ పదవి అలంకరించ గలడన్న ప్రచారంకూడా వినబడుతోంది. అయితే ఆర్టీసివారు ఛైర్మను ఎవరన్న ఊహాగానాలుచేస్తున్న క్రమములోనే ప్రకాశంజిల్లాకు చెందిన అభ్యర్థులపేర్లే ఉచ్చరించడం విడ్డూరంగా కనిపిస్తోంది.

ఏది ఏమైనా అసలే రక్తపోటున్న అరేటికి ఈ సస్పెన్సు యింకా పోటును అధికంచేస్తున్నట్లు అభిజ్ఞ వర్గాల భోగట్టా!

ఒంగోలు న్యూస్

రెండు మాసాలుగా ముఖ్యమంత్రి రామారావు ఈ విషయంలో నిర్ణయం తీసుకోక పోవటం అనేక మందిలో ఆశలు చిగురింపజేస్తున్నాయి. వినవస్తున్న సమాచారం ప్రకారం మొన్న దేశం ఎన్నికల్లో వివిధ నియోజకవర్గాల్లో నేలకొరిగిన యోధులు, యిప్పటి కుర్చీఆశతో రాజధానికి పరుగులెడుతున్నట్లు తెలుస్తోంది. అయితే యిటీవల టి. టి. డి. ఛైర్మనగా శ్రీ ఎన్. టి. ఆర్. ఆడిటర్ శ్రీ సీతారామయ్య ఎంపిక ఆర్టీసి పదవికూడా ఏ ఆంధ్ర పక్షపాతికో, లేక ఆలకలోవున్న అల్లుడికో కట్టబెట్టబడుతుందని వినవస్తోంది. ★

సింహపురి చలనచిత్రాకాశంలో ప్రభవిస్తున్న నూతనతార

కామాక్షి

(డీలక్స్ థియేటర్)

దర్గామిట్ట, నెల్లూరు

నెల్లూరు దక్షిణభాగంలో
సినిమాథియేటర్ లేదనే
కొరత తీరబోతూంది!

దర్గామిట్ట వాసులకు చేరువగా
అత్యాధునిక చిత్రమందిరం
ప్రారంభం కాబోతూంది!

ఈ అందాల సౌధం మీ అందరిదీ-
కన్నులవిందుకు త్వరలో పిలుస్తాం

సాధు నరసింహరావు
సాధు నారాయణరావు
సాధు నాగేశ్వరరావు

PEST CONTROL (INDIA) Pvt. LTD.,

Regd. Office Yusuf Buildings, M. G. Road, P. B. No. 1510 BOMBAY-23

WITH THE BEST COMPLIMENTS

రాయవరపు శంకరయ్య అండ్ సన్స్
ట్రంకురోడ్డు - నెల్లూరు
ఫోన్ : 6880

మోడర్న్ స్టోర్స్
ట్రంకురోడ్ - నెల్లూరు
ఫోన్ : 6794

విమల్ బిల్డ్ హౌస్
కావలి : నెల్లూరు
ఫోన్ : 4420

పద్మిని జువెలరీ
దర్శకుడార్ - నెల్లూరు
ఫోన్ - 4714

S. M. P. PVT. Ltd.
Brindavanam, Nellore.
Phone : 6721



Pleased to announce their Inauguration
of a full pledged
BASE OFFICE
at 14/50, Kapu street. Nellore.
on 15-10-86 Monday at 10-55 A. M.

Branches all over the Country

Our professional services
TERMITE CONTROL
Treatment for white ants

Fumigation, Mosquisto Control
Rodent control. Ship fumigation
Garden pest control, carpet control
Weed control etc.,

A Member of National
Pest Control Association U. S. A.

Founder Member Indian
Pest control association



With the Best Compliments :
డా. ఏటి. సత్యనారాయణమూర్తి
ధయాజెటిక్ క్లినిక్
18/1059 దర్గామిట్ట - నెల్లూరు
ఫోన్ : 5888

నెల్లూరు రీ(రెడింగ్ కంపెనీ
కోవూరు
ఫోన్ : 891

కె. రామచంద్రారెడ్డి బి. కె.
సింధూర సర్వీసింగ్ సెంటర్
రామకృష్ణ : నెల్లూరు
ఫోన్ : 6048

మూర్తి యంజనీరింగ్ కంపెనీ
మనుమసిద్ధి : నెల్లూరు
ఫిస్టింగ్ఫాక్టరీ సుగుణా మోటార్స్
ఫోన్ : 6867, 6168 ఆటో: 6169

Janatha Jewellers
Mandapala veedhi Nellore.

With Best Compliments :

J. K. REDDY
CONTRACTORS
"PADMALAYA"
NELLORE-3.
Phone : 5377, 6377

KALYANI FILMS
Phone 4617
Raghava CINE Complex (AC)
Phone 6688
LEELA MAHAL (AC)
Phone 6417
ARCHANA (AC)
Phone 5072
SESH MAHAL

శ్రీ వెంకటేశ్వర హార్డ్‌వేర్స్ అండ్ పెయింట్స్
జెన్‌రస్ అండ్ మిరలీనా పెయింట్స్
గుంటూరు - నెల్లూరు
ఫోన్ : 6441

పోలయ్య
పెయింటర్ అండ్ ఆర్టిస్ట్
కోవూరు - నెల్లూరు

పిడూరు నాగేశ్వరరావు B. Sc, B. L.
ఎడ్వకేట్
33/440, మద్రాసు బస్టాండ్ దగ్గర
నెల్లూరు

With the Best Compliments :
నీటి బుక్ కాంప్లెక్స్
ట్రంకురోడ్ - నెల్లూరు
ఫోన్ - 5692

ఆర్ ఆర్ సూపర్‌మార్కెట్
ఆర్ ఆర్ స్ట్రీట్ - నెల్లూరు.
పి. వి. సుబ్బారావు బి. ఎస్సి.
ఫోన్ : 6060

Jewellery House
Achari veedhi, Nellore.
Phone : 4266 5156

With the Best Compliments :
కామాక్షి థింక్స్ థియేటర్
వెంకటాచలం, నాగేశ్వరరావు, నాగేశ్వరరావు
వరుసలు - నెల్లూరు
ఫోన్ : 6699

కోవూ & కో
మున్సబుదారిపేట - నెల్లూరు
ఫోన్ : 3609

MAX INTERNATIONAL INFUSIONS
Mfg : I. V. Fluids
Narukur, Nellore Dist.

With the Best Compliments :
రావ్ అండ్ కుమార్
థింక్స్ ఆన్సిస్టోన్ సిమెంట్ పేవలు
9/750 ట్రంకురోడ్ - నెల్లూరు
ఫోన్ : 6999

శ్రీరామ్ టింబర్స్ & జనరల్ మర్చంట్స్ ప్రై. లి.
శ్రీ వెంకట కాంప్లెక్స్
2/8 స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు
ఫోన్ : 6210

Standard Packings
Mfg : Baliss Brand Packing Materials
Madras Nellore Sivakasi
Phone : 447180 5588 1709

వర్తక ఏ. వి.
ఆర్. ఆర్. స్ట్రీట్ - నెల్లూరు.
ఫోన్ : 5951

డాక్టర్ జి. కొండారెడ్డి
వెంకిస్ట్
ఉమ్మగుంటపాళెం నెల్లూరు
ఫోన్ : 6274

హోటల్ సింహపురి-పి. వి.
కైవల్యాత్మ రోడ్డు నెల్లూరు
రాంకెవ్ (ఆపర్)
మహర్‌లాల్ మోటారు
ఆటోమోటివ్ - నెల్లూరు
ఇక్కడ : రేషన్‌కు వరి కోసం -
ఇన్సులిన్ సూదులు ఆటో ఫ్యాక్టరీ
ఫోన్ : 6624

నెల్లూరు నుడిచప్పట్లు

వినమ్రకుడు

ముఖ్యమంత్రి వరాలు- 15 కోట్లు నిధులు

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు 9,10 తేదీలలో జిల్లాలో విస్తృత పర్యటన చేశారు. ఉదయం గిరిజనుల కాపరి వరకు, రాపూరు మండలాలలో ఆయన ముఖ్యమైన ప్రసంగాలలో ఆయన ముఖ్యమైన ప్రసంగాలలో ఆయన ముఖ్యమైన ప్రసంగ

శ్రద్ధాంజలి



మా ప్రియతమ కరుణామయి, స్నేహశీలి, అనురాగమూర్తి

శ్రీమతి ఉచ్చూరు బుజ్జమ్మ

5.10.1986 ఆదివారం రాత్రి మమ్ములను, బంధుమిత్రులను శోకసముద్రమున వదలివెళ్ళిపోయింది. భగవంతుడు ఆమె ఆత్మకు శాంతి కలుగజేయుమని ప్రార్థిస్తూ-

ఉచ్చూరు ఆదెపరెడ్డి (భర్త)

సౌత్ బోగ్‌రోడ్డు, టి. నగర్, మద్రాసు-600 017.

ఉచ్చూరు సుధాకరరెడ్డి (కుమారుడు) - వసంత (కోడలు)

సోమారెడ్డి దయాకరరెడ్డి (అల్లుడు) - సుజన (కుమార్తె)

అశ్రుతర్పణం



శ్రీ ఏలూరు సుబ్బరామరెడ్డిగారు

6-10-86 తేదిన స్వర్గస్థులైనారు.

ఆయనకిదే మా హృదయపూర్వక అశ్రుతర్పణం

వారి కర్మక్రతువులు:-

15-10-86 బుధవారం - పిలుపు

16-10-86 గురువారం - ఎత్తురేవు

ఇందుకూరుపేటలో జరుగును. తెలియజేయుచున్నది.

కుమారులు:		కోడళ్ళు:
ఏలూరు పట్టాభిరామరెడ్డి	-	మీనమ్మ
ఏలూరు వసంతకుమార్‌రెడ్డి	-	హేమమ్మ

అల్లుళ్ళు:		కుమార్తెలు:
కాకాణి పాండురంగారెడ్డి	-	సుజాతమ్మ
జక్కా గోపాల్‌రెడ్డి	-	సులోచనమ్మ

గునుపాటి సౌజన్యమ్మ

తిమ్మారెడ్డి సుఖవేణమ్మ

మనుమలు - మనుమరాండ్రు

మంత్రుల అసమ్మతి

[మొదటిపేజీ తరువాయి]

వీరు కలపెట్టునట్టు వార్తలు వస్తున్నాయి. ఇందుకు నాందిగా జానారెడ్డి ఇప్పటికుంచే ముఖ్యమంత్రికి దూరంగా మసలుతున్నారు. ఎన్టీఆర్ అనంతపురం జిల్లాను కరువు పర్యటనకు వెళ్తే, ఆ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా వుండికూడా ఆయన ఆటు ముఖంచూపలేదు. ప్లానింగ్ బోర్డు సమావేశానికిగూడా పోలేదు. పైపెచ్చు, ముఖ్యమంత్రి రాజధానిలో లేని మూడు రోజులూ ఆయన కార్యాలయం అసమ్మతి ఎమ్మెల్యేలు, మంత్రులతో మూగిపోయింది.

ఢిల్లీలో తెలుగుదేశం సర్వాధినేతకు, కేంద్రకూడా వీరితోచేతులుకలిపారన్న వదంతినిజమేనన్పిస్తోంది. ఉభయులకూ శ్రేయోభిలాషి అయిన కె. సత్యనారాయణ ఈ సయోధ్యకు సూత్రధారణ చేస్తున్నారట.

ఇంకొకప్రశ్న. మంత్రుల పనితీరుపై సమీక్షచేసే బాధ్యతను ముఖ్యమంత్రి తనఅల్లుడు చంద్రబాబునాయుడుకు అప్పజెప్పడంతో, వీరికి వంటిమీద తేళ్ళు జెర్రులు ప్రాకినట్టుగా వుంది. మంత్రులు రాజ్యాంగం ప్రకారం ముఖ్యమంత్రికే బాధ్యులు. వారి ప్రమాణ స్వీకారంకూడా మంత్రివర్గ రహస్యాలను ఎవరికీ వెల్లడించకూడదనేదే! అటువంటప్పుడు మంత్రుల పనితీరును పార్టీ ప్రధాన కార్యదర్శి సమీక్ష చేయడం రాజ్యాంగ విరుద్ధమేకాదు, నైతికనియమాలకుకూడా భంగకరం! బాబుగారు తమను పిలిపించుకుని, బెత్తం ఝళిపిస్తే ఇక తమ పదవులకు విలువేముంటుందన్నది వీరి ఆక్రోశం. ఇప్పటికే అధికారులకు మంత్రులంటే గడ్డిపోచంత విలువలేదు. వారి ఆదేశాలను సెక్రెటేరియట్ గుమాస్తాలు కూడా లెక్కచేయడంలేదు. మంత్రి వేసిన నోట్ ఆర్డర్‌ను సెక్రెటరీలు చెత్తబుట్ట దాఖలుచేస్తున్నారు.

అయితే మంత్రులు అసంతృప్తితో ఇప్పటికిప్పుడే ఏదో విరగబొడిచేస్తారనుకోవడం పొరపాటు. అంతటి ఆత్మస్థైర్యమూ వారిలోలేదు - వున్నా వెనుకనిల్చే ఎమ్మెల్యేలలో ఆసక్తిలేదు. అందులోనూ సాధారణంగా అసమ్మతి అంటే ముందు కన్పించే పెద్దల్లుడు వెంకటేశ్వరరావు ప్రస్తావన ఈసారి ఎక్కడా కన్పించడంలేదు. ★

పి. టి. ఉష

(మొదటి పేజీ తరువాయి)

జయమే. ఈత, సైకిలింగ్, జిమ్నాస్టిక్స్, టెన్నిస్, వాలీబాల్ ఇత్యాదుల సంగతి సరేసరి. అఖరకు త్రుటిలో విజేతగా గణుతికెక్కిన హాకీలోకూడా ఇండియా పరువు పాతాళానికి దిగజారిపోయింది. సెమీఫైనల్స్‌లోనే దావుడెవ్వరికి వెనుదిరిగి వచ్చిందంటే, ఎంత సిగ్గుచేటు?

అసలు 1982 పోటీలస్థాయినైనా మన క్రీడాకారులు నిలబెట్టుకోలేకపోయారంటే, మన జాతి యువతరం మూలుగుల్లో బలహీనత అనేక్యాన్సర్ నిండిపోయిందనే అనుకోవాలి! కనీసం 1990 నాటికైనా మన ఆటగాళ్ళ జట్టులో కనీసం పదిమంది పి టి ఉషలు తయారుకావాలి: అందుకు మార్గదర్శకంగా పిటి ఉషను జాతీయ సంపదగా పరిగణించి క్రీడాకారులందరికీ ఉత్తేజం కల్పించాలి. ★

జిల్లావార్తలు

(8 వ పేజీ తరువాయి)

గూడూరు డి. ఆర్. డబ్ల్యు. కాలేజి వార్షికోత్సవం

గూడూరు దొడ్ల రమణమ్మ మహిళా కళాశాల వార్షికోత్సవ సభ జరిగింది. సభను కాలేజి కమిటి అధ్యక్షుడు శ్రీ ఎ. శ్యామసుందర్‌రెడ్డి అధ్యక్షించారు. శ్రీ దొడ్ల భాస్కరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గూడూరు సబ్ కలెక్టర్ సతీమణి శ్రీమతి నిర్మలాపీటర్ విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేసారు. శ్రీమతి దేవకీభాస్కర్‌రెడ్డి అధికమార్కులు పొందినవారికి, ఆటలపోటీల్లో గెలిచిన వారికి బహుమతులు పంచిపెట్టారు. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీమతి కె. మహాలక్ష్మి నివేదిక చదివారు. విద్యార్థి సంఘ అధ్యక్షురాలు కుమారి వాసంతి స్వాగతం పలికారు.

కోవూరు సాహిత్య సభలు

చైతన్య సాహితీ సమితి ఆధ్వర్యంలో కోవూరు శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో 27, 28 తేదులలో సాహిత్య సభలు జరిగాయి. 27 తేది సభకు యర్లగడ్డ ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ శ్రీ భూపతిరావు అధ్యక్షించారు. శ్రీ యల్లంరాజు శ్రీనివాసరావు భాగవత ప్రాశస్త్యాన్ని గురించి మాట్లాడారు.

28 తేది సభకు శ్రీ పందాగ్నుల నరసింహశర్మ అధ్యక్షించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజి హిందీపండిట్ శ్రీమతి జి. శర్వాణి రచించిన 'జానకి గాథాలహరి' కావ్యాన్ని ఆవిష్కరించారు. తర్వాత శ్రీ యల్లంరాజు శ్రీనివాసరావు భాగవతంలోని కృష్ణతత్వంను వివరించారు.

V.R.C. High School Nellore

Invites furthei applications for the following posts in view of Extended age limits :

1) URDU GRADE I (One Post) with requisite minimum qualifications 2) P.E.T. (One Post) Minimum qualifications Grade I P. E. T.
3) RECORD ASSISTANT (One Post) Minimum qualification Xth Class

AGE LIMIT :

As per age concession extended in G.O.Ms. No. 359 General Administration (Gen. A) Department dated 1-7-86

36 years for F.Cs. 41 years for others

Applicants are requested to send applications along with true copies of certificates to the undersigned by Registered Post so as to reach on or before 23-10-1986 and to attend for interview at 9-00 A M. on 25 10-1986 at their own expenses in the V. R. College High School premises.

Those who have already applied and appeared for interview on 9-10-86 in response to earlier advertisement date 28-9-1986 need not apply and appear again for interview.

-M. A. Sesha Reddy

10-10-86 Secretary & Correspondent.

లక్ష్మి నర్సరీ

బస్ షెల్టర్ ఎదురుగా

మనుబోలు - నెల్లూరుజిల్లా

12-10 86 విజయదశమి ఉ. 10-30 గం.కు శుభారంభం

మీకు కావలసిన సుబాబుల్ నారు అందుబాటైన రేటుకు మావద్ద లభించును.

-యం. సుబ్బారావు ఎం. ఏ., బి. ఎల్.

విజయదశమి శుభాకాంక్షలతో

బి. మల్లికార్జున్

ఆర్కిటెక్ట్ & ఇంజనీర్

15/88, బృందావన్, నెల్లూరు

10, దండపాణిస్ట్రీట్, టి. నగర్, మద్రాసు-17

బి. సి. [క్రిస్టియన్] హాస్పిటల్, నెల్లూరు

ఈనెల 1-10-86 నుండి మా హాస్పిటల్‌నందు దంతవైద్య విభాగము ప్రారంభించబడినది. దంత వైద్యమునందు మరియు నోటికి సంబంధించిన శస్త్ర వైద్యమునందు నిపుణులయిన డా. బి. వి. రఘునాథరెడ్డి యం. డి. యస్. (Dental & Oral Surgeon) ఉ 8 గంటలనుండి 10 గంటలవరకు రోగులను చూచెదరు.

—Superintendent.

శివారెడ్డి పద్యాలు

గండం తప్పింది

వెండి నాళ్ల క్రితము నేనీ జమీన్‌రైతు
ముఖక పెట్టారింద ముక్తసరిగ
ఆనవాయితీగా నిడుట్టు జాగ్రత్త
అని. గ్రహించి నీకు అర్పణా!

కలసాలపాలి పెన్నిరాని తరాని
గాంధి ఇందిరమను గాలి ప్రాణి
జేసినారు నీకు వేగాడుప్రాపిష్ఠ
ఎగువ సిక్కు జాతి! కేరుసేత!

వెంకటేశ్వరకంటి సిక్కు లయకైన
రాజధానికోర్కి రావికంటి
మురుతుకారు కొంత మొరటితేమోనమ్ము
పాలకులకు నెవరు తవికేదాదు

ఆ బానిసత్వ ఆ తుకు ప్రాయుడ్లే
ఆ కిరాతకుడ్ల, అంతుకంతు
తేల్చుకోండి, కోర్టుతీర్పు అక్కరేమ
మరణదండనంబె మామురేగ!

ఆ తియాను మాట
యీ ప్రజాస్వామ్యమ్ము
తప్పకిరాదు, గోరతపటితెరత్ప

జాగుకతమ దేశం బంగారు ఘాతకంలో
కలసిపోద్ది. కోప్యం కవికిదిబను!

ఎవరు గానివాళ్ల, ఎవరు పిరైనోళ్ళ
కొతులవ్వి టికిని మూతులోరటి
మెక్కి గడు-కిల్లి సింహాసనముమీదె...
పైనె కన్ను లల గ్రతిమొగడి!

వేమన్న

కవులకెల్ల నీవె కవిత అదర్శమ్ము
పండితులకు నీవు కట్టుగొమ్మ
నీకు నీవెసాటి నిజమైన కవివిక
సత్యాగల్ల బ్రహ్మదేశ నీవు!

దుష్టులప్రినావు దొడ్డవేల్పుల ల్ల.
కూలద్రోసినావు బలమతాల,
సిగ్గువిసినావు చీల్చిచెండాడావు
లోభిమగల తెలిపి లోటుపాట్లు!

భాగవతము మూటల్ల గాస్త్రాలెవి
చదవకల్ల నీకు కదపకల్ల
తీర్థయాత్రలోను త్రిభువనాల నాన్నాయి
రకరకాల వేమన్న రచనలందు!

for CONTACT LENSES fitting

1. HARD LENSES: Ordinary & Gas permeable.
2. SOFT LENSES: Daily wear & extended wear.

Please consult :
Dr. P. RAGHURAMI REDDY
Eye Specialist
Opp. V. R. College - NELLORE.

During working hours of the Clinic.
Morning 9 a.m. to 1 p.m. & Evening 5p.m to 8 p.m.

చంద్రగ్రహణం

17-10-88 వ తేది ఆశ్వయుజ శుద్ధ పూర్ణిమ శుక్రవారం రాత్రి 10-57 గంటలకు చంద్రగ్రహణం పట్టును. రాత్రి 2-57 గంటలకు గ్రహణం విడుచును.

చిత్తకార్తె

24-10-88 తేది శుక్రవారం ఉదయం 6-17 గం॥ వరకు చిత్తకార్తె వుండును.

ధరలు

ఈ ఆశ్వయుజ మాసంలో సర్వధాన్యముల ధరలు పెరుగును.

అక్టోబరు తిథులు

11 శని అష్టమి ఉ. 8-08 గం. వ.
నవమి తె 5-50 ..
మహర్నవమి
12 ఆది దశమి రా. 3-43 ..
విజయదశమి
13 సోమ ఏకాదశి రా. 2-07 ..
14 మంగళ ద్వాదశి రా. 12-43 ..
15 బుధ త్రయోదశి రా. 12-04 ..
16 గురు చతుర్దశి రా. 11-23 ..
17 శుక్ర పూర్ణిమ రా. 11 28 ..

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

ఇల్లు బాడుగకు ఇవ్వబడును

నెల్లూరు బాలాజీనగర్‌లో (డోర్ నెం 20-39-ఎ-6, కమ్యూనిస్టు ఆఫీసు భవనం వెనకవైపు) నూతనంగా నిర్మించిన ఆధునిక భవనం బాడుగకు ఇవ్వబడును. బ్యాంకు ఆఫీసర్లు లేదా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకే ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. వివరాలకు అడ్రెంట్లో సంప్రదించండి!

మహా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు

విజయదశమి శుభాకాంక్షలు

సాటిలేని మేటి

ECtv




ఇప్పుడు పూర్తి సర్వీసు సదుపాయాలతో నెల్లూరు టౌనులో మావద్ద లభిస్తున్నది.

AVAILABLE THE FAMOUS PORTABLE ECTV

Authorised Sales & Service Dealers

గాయత్రి ఎలక్ట్రానిక్స్	గాయత్రి ఎలక్ట్రానిక్స్
సూపర్‌మార్కెట్ దగ్గర	8, జి. ఎ. యస్. ఆర్. కాంప్లెక్స్
17/129, ట్రంకురోడ్డు	పాత నెహ్రూ మాన్షన్
నెల్లూరు.	మద్రాసు బస్టాండు దగ్గర
ఫోన్ : 6273.	నెల్లూరు-524 003

వీడియో కవరేజ్ చేయబడును.



కృతజ్ఞతలు

25 9 88న జరిగిన బ్రహ్మ డిగ్రీ కళాశాల విద్యార్థి యూనియన్ ఎన్నికలలో నన్ను ప్రెసిడెంటుగా గెలిపించిన విద్యార్థిని విద్యార్థులకు, పురప్రముఖులకు కళాశాల సిబ్బందికి నాహృదయ పూర్వక కృతజ్ఞతలు.

పఠాన్ జిలానీఖాన్
బి. కాం., 3 సం.

నెల్లూరుజిల్లా రైస్ మిల్లర్లు, డీలర్ల అసోసియేషన్

ఆఫీసు భవన ప్రారంభోత్సవం

ఆహ్వానము

లక్ష్మీపురం (నెల్లూరు 2) లోని మా సంఘ కార్యాలయ భవనానికి
జిల్లా కలెక్టరు శ్రీ జన్నత్ హుసేన్ ఐ.ఏ.ఎస్.

13-10-86 సోమవారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభోత్సవం జరిపెదరు
పై కార్యక్రమానికి అందరూ విచ్చేయవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

జె. కె. రెడ్డి గౌరవాధ్యక్షుడు	కంచెర్ల సుబ్రహ్మణ్యం గుప్త ఉపాధ్యక్షుడు	కంకణాల బలరామయ్య సంయుక్త కార్యదర్శి
డి. రఘునాథరెడ్డి అధ్యక్షుడు	పి. రవీంద్రరెడ్డి కార్యదర్శి	పిడూరు వెంకటసుబ్బారెడ్డి కోశాధికారి

ఎన్టీ ఆర్ నిర్ణయాలన్నీ ఇట్లనే వుంటాయి!

(మా మద్రాసు విలేఖరి)

తెలుగు చలనచిత్ర పరిశ్రమను మద్రాసునుంచి హైదరాబాదుకు తరలించే విషయంలో సలహాలిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఇందులో దాసరి నారాయణరావు, కె. రాఘవేంద్రరావు, డైరెక్టర్ ఎ. కోదండరామిరెడ్డి, హీరో యు. కృష్ణంరాజు, హీరో కె. చిరంజీవి, సంగీత దర్శకుడు చక్రవర్తి, నిర్మాత డి. రామానాయుడు, నిర్మాత టి. త్రివిక్రమరావు సభ్యులు. కన్వీనరుగా హీరో మురళీమోహన్, సమన్వయకర్తగా రాష్ట్రసమాచార పౌరసంబంధాల కమిషనర్ వి. సైదులు నియమింపబడ్డారు. అక్కినేని నాగేశ్వరరావు గాని, హీరో కృష్ణగాని వారికి నచ్చిన హీరోలుగా వుండేవారినిగాని ఈ సలహా సంఘంలో నియమింపబడకపోవడం గురించి చిత్రపరిశ్రమలో పలువురు విస్మయం చెందారు. ఎందుకీ పక్షపాతం? అక్కినేనికి, కృష్ణకు హైదరాబాదులో సొంత స్టూడియోలు వున్నాయి. సాధకబాధకాలు, సమస్యలు వీళ్ళకు బాగా తెలుసు. వీళ్ళను నిర్లక్ష్యంచేయడం కేవలం వుద్దేశ్యపూర్వకంగా జరిగినదే. ఇటువంటి సలహాసంఘంలో ఎన్. టి. ఆర్. కు సంబంధించినవారిని నియమించడంవల్ల తీసుకోబడే నిర్ణయాలు కూడా అంతంతమాత్రంగానే ఉంటాయని ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. దీనిపై విసురుగా అక్కినేని ఒకచోట సభలో "నేను సజీవంగా వుండగా తెలుగు చిత్ర పరిశ్రమ హైదరాబాదుకు తరలిరావడం కల్ల" అని చెప్పారుకూడా.

> అక్కినేని కృష్ణలకు సలహాసంఘంలో స్థానం లేదు!

"డబ్బుతో కొనలేనిది ఆరోగ్యమొక్కటే!"

- సుహాసినికి అంజలి సలహా

"దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనేదిమంచికర్తతే, అంతుకని నిద్రాహారాలుమాని అహర్నిశలు పనిచేస్తూ ఆరోగ్యాన్ని పాడుచేసుకోకూడదు. ఆ తర్వాత ఎంతడబ్బున్నా దానివల్ల కొనలేనిది ఆరోగ్యమొక్కటే." అని ఇటీవల 'పున్నమి చంద్రుడు'' షూటింగ్ లో నీరసంగా కనపించిన సుహాసినికి సినియర్ నటి అంజలీదేవి ఇచ్చిన సలహా సుహాసినికేకాక యువ నటీమణులందరికీ వర్తిస్తుంది. సుహాసిని ఇప్పుడు చాలాబిజీ తార. రాత్రిళ్లు పన్నెండు గంటలవరకు ''సంసారం ఓ చదరంగం'' చిత్రంలో నటిస్తోంది. ఉదయంపూట రెండుచిత్రాలు మరో ప్రక్క లావెక్కుతానేమో అన్న భయంతో ఉపవాసం, ఎప్పుడో ఒక రోజు సెట్ లో కోపిల్లి పడిపోవచ్చు. ఆతర్వాత కనీసం నెలరోజులపాటైనా విశ్రాంతి అవసరమవుతుంది. అప్పుడు ఎన్నోచిత్రాలు పనులకోవలసివస్తుంది. అందుకేతరుగెత్తి పాలుత్రాగడంకన్నా నిలుచోని నీళ్ళు త్రాగడంమేలు" అని అంజలీదేవి అనుభవపూర్వకంగా చెప్పింది.

అక్టోబరులో ఎన్నో చిత్రాలు

అగ్రదర్శకుని ''ఉగ్రనరసింహం'' చిత్రానికి ప్రజలు ఉగ్రులయ్యారు. జయప్రద కాల్ షీట్లు ఇవ్వకపోవడంవల్ల ఆ చిత్రం అతుకుల బొతుకులా తయారైందంటూ దానిపై ప్రేక్షకులకు ఒక ''క్విజ్'' కూడా ఇచ్చారు దాసరి తన ''ఉదయం'' పత్రికలో అయినా ఫలితం లేకపోయింది.

ఇదిలావుండగా అక్టోబరు 2న కోదండరామరెడ్డి దర్శకత్వం వహించిన ఒక రాధ-ఇద్దరు కృష్ణులు, రాక్షసుడు విడుదలయ్యాయి ఒకదానిలో కమలహాసన్, మరొకదానిలో చిరంజీవి హీరోలు. పదహారేళ్ళ అమ్మాయి చిత్రంకూడా అక్టోబర్ 2 న విడుదలైంది.

బాలకృష్ణ ద్విపాత్రాభినయంతో అపూర్వ సహోదరులు, కృష్ణంరాజు హీరోగా తాండ్ర పాపారాయుడు; కృష్ణ హీరోగా పరశురాముడు శాంతినివాసం, నాగార్జున హీరోగా అరణ్యకాండ, భానుచందర్ హీరోగా పెద్దరికం, రాజశేఖర్ హీరోగా దొంగబిడ్డ శోభన్ బాబు హీరోగా ఉదయం...; అక్టోబరులోనే విడుదలకానున్నాయి ఇక డబ్బింగ్ చిత్రాలు వేరే.

ఒకేనెలలో డజను చిత్రాలు విడుదలవడం తెలుగు ప్రేక్షకులకు కొత్తేమీ కాదు కాని, ప్రజలపరిస్థితినికూడా నిర్మాతలుగాని కొనుగోలుదార్లుగాని గుర్తించాలి. కొన్ని ప్రాంతాలలో అతివృష్టి నుంచి, మరికొన్ని ప్రాంతాలలో అనావృష్టినుంచి ప్రజలు ఇంకా తేరుకోలేదు. నిత్యావసర వస్తువుల ధరలు కాస్తోకూస్తో పెరుగుతూనేవున్నాయి. ఇన్ని బాధలతో సతమతమవుతున్న ప్రజలమీదికి ఇన్ని చిత్రాలు విసిరితే ఎన్నని చూడగలరు? తెలుగు చిత్రపరిశ్రమ కళకాకుండా, వ్యాపారం కాకుండాపోతే ఎలా?

—కొరవ 11 పేజీలో



సుమన్ పెదలమీద స్మిత

('తమ్ము సంకెళ్లు'లో ఒక సన్నివేశం)

పరువంలేని పదహారేళ్ల అమ్మాయి!

దాసరి శిష్యగణంలో ఒకరైన పి. యస్. కృష్ణమోహన్ రెడ్డి దర్శకత్వంలో వెలువడిన ఓ సాదాసీదా అనారోగ్యకరమైన (అతి) హాస్య భరితచిత్రం 'పదహారేళ్ళ అమ్మాయి'. కథాబలం, కథనబలం లేకుండా నవ్వులు పండించాలనే దర్శకుని వృధా తాపత్రయం ఈ చిత్రం రూపొందటానికి ప్రేరణ. సునిశిత హాస్యం అందించలేని ఈ తరహా చిత్రాలు ఎలా విసిగిస్తాయో, వెకిలిచేష్టలు వెర్రినవ్వులు వినోదం పేర ఎంత వెగటును పుట్టిస్తాయో, ఈ చిత్రం చక్కని ఉదాహరణ.


ఇలాంటి చిత్రాలకు సంభాషణలు ప్రాణంపోస్తాయి. ఆ మాటలు నవ్వుల పువ్వులు వెదజల్లి, చిత్రం ఆసక్తికరంగా నడవడానికి కారణభూతమయ్యి, ఓ తీపి గుర్తుగా మనకు మిగిలే భావన కల్గిస్తాయి కాని ఇదేం కర్మమో, చక్కని ఇతివృత్తంతోపాటు, సరససంభాషణలు కరువైన ఈ సినిమా రోతపుట్టిస్తుంది. దర్శకుని అజాగ్రత్తకు ఆనవాలుగా కన్పిస్తుంది.

ఓ అబ్బాయి, పదహారేళ్ళ అమ్మాయిని పెళ్ళి చేసుకోమన్న సలహా విని, కొన్ని నాటకాలు చేతబట్టుకొని 'అమ్మాయి' వేట ప్రారంభించడం, ఓ 'పాపాయి' అతని వలలో పడడం, ఆ 'పాపాయి' ముందు రకరకాలుగా

> సి. నారాయణరావు

—కొరవ 11 వ పేజీలో







జాతకములు - ముహూర్తములు

జాతకములు వ్రాయుట, చెప్పుట, వారి ముహూర్తములు, శంకు స్థాపన గృహప్రవేశము ముహూర్తములు చెప్పబడును

మంత్ర యంత్రములు

వాస్తు దోషనివారణకు వాస్తుదోషం గల ఇండ్లకు శ్రీ 30 సం॥ పైగా అనుభవం గల యంత్రములు చేయించి ఇవ్వబడును. వివరములకు: నృపతి (శిల్పి - సిద్ధాంతి) శ్రీ శివాని I.T.I. కాంపౌండుకు రంగనాయకులపేట-నెల్లూరు.



ONIDA
Neighbours' envy. Owners' pride.

J. V. C. JAPAN
ఆథరైజుడు డీలర్స్
సేల్స్ అండ్ సర్వీసు

శ్రీదేవి ఏజెన్సీస్
బి. రాయాజీవీధి - నెల్లూరు
ఫోన్: 5994

ఉత్తరక్రియలు



మా తండ్రి
అల్లూరు శ్రీనివాసులురెడ్డిగారు
పాట్టిపాడు
2-10-86 తేది గురువారం స్వర్గస్థులైనారు. వారి ఉత్తర క్రియలు
21-10-86 తేది దినము
22-10-86 తేది శేషం
పాట్టిపాడులో మా స్వగృహమున జరుగును.
అల్లూరు మస్తాన్‌రెడ్డి
చినమస్తాన్‌రెడ్డి

భార్య: ఆదెమ్మ
కల్లి: రామేమ్మ
కోడళ్ళు: మంజుల
శిరీష

జమీన్ రైతు చందా
సంవత్సర చందా 50-00
ఆరునెలలకు 26-00
విడిప్రతి ఒక రూపాయి

పినాకినితీరం

(2 వ పేజీ తరువాత)

తేరటు: బి సి అంటే బాబు క్యాండిడేట్ (Babu Candidate) అనట. ఇంకా వ్యాప్తిలో వున్న ఈ సంకేత కథా సంగతి మొన్న మొన్నటి వరకు నాకు తెలియదు: ఎవరో వివరిస్తే విస్తుబోయాను!

దేశంపంగతిపోనీండి; మనరాష్ట్రాన్ని రాజకీయ నాయకులు ఏగతిపట్టిస్తున్నారో చూచినపుడు ఆవేదన కలుగుతుంది. ప్రాంతీయ తత్వాలతో రెండుసార్లు పతన మయ్యాము; ఇప్పుడు కులతత్వాలతో నాశనమైపోతున్నాము. ప్రాంతీయ తత్వాలుగాని, కులతత్వాలుగాని కొందరు వ్యక్తులు తమస్వార్థప్రయోజనాలకు ప్రేరేపించేవేకాని ఆ ప్రాంతం, ఆ కులం శ్రేయస్సుకు మాత్రం కాదు! అన్నికులాలకు ప్రత్యేక సంఘాలున్నపుడు నెల్లూరు జిల్లాలో కమ్మజన సంఘం ప్రారంభం తేడంలో వింత ఏముంది? మనసులో నాటుకపోయిన కులతత్వ కల్మషాన్ని చట్టాలు తొలగించలేవనుకొండి, కనీసం కుటుంబ ఘాలనైనా నిషేధిస్తూ ఒక చట్టం రావడం అవసరమనిపిస్తుంది. అంతే కాదు ఆ తత్వం లేనివారు- వారిసంఖ్య ఎంత తక్కువైనా కానివ్వండి- దానికి వ్యతిరేకంగా ఒక వుద్యమాన్ని తీసుకురావడంకూడా అవసరమే!

NSD

చిత్రసమీక్ష

(9 వ పేజీ తరువాత)

గొత్రాలచెప్పి పెళ్ళి చేసుకోవడంవరకూ ఒకటిగాను, 'పాపాయి' స్నేహితురాలు పందెంకోసం ఏర్పరచిన అనుమానం, పెనుభూతమై వాళ్ళ సంసారం చిందరవందర కాబోయే పరిస్థితుల్లో నిజం తెలియడం వాళ్ళ జీవితం మూడు పువ్వులు, మూడువందల అరవై అయిదు వసంతాలుగా సాగిపోవడం, మరొకటిగాను కథ ముగుస్తుంది.

నరసకోసమే సృష్టించిన అనహజ సన్నివేశాలు, అభివృత్తంలో సమ్మిళితం కాని పేలవమైన పాత్రలు, అస్తవ్యస్తమైన కథ చిత్రాన్ని నిర్వీర్యం చేశాయి. దర్శకుని 'కల్పనా' లేమికి, అసమర్థతకు అద్దం పట్టాయి.

చంటిబాబు అనబడే ప్రధానపాత్రను పరిచయం చేయడం, ఆ పాత్ర తీరు తెన్నులు నడిపిన విధానంలో ఎక్కడా క్రొత్తదనం కన్పించదు. హాస్యంకోసం చేసిన అనవసరమైన ఆర్భాటం తప్ప 'హీరో' పాత్ర, పాపాయితో చెప్పిన 'సినిమావాళ్ళ పరిచయం' అనే అబద్ధాన్ని, నిజంకాకతంలో చేసిన చిలిపి కథలో, ఉన్నట్టుండి ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం గుమ్మంముందు ప్రత్యక్షం కావడం, ఆ యమాలిని ఇంటికి రావడం, దాసరి ఆఫీసులో కలవడం లాంటి సంఘటనలు బాగా రూపొందాయన్పిస్తుంది. ఇక్కడ మినహా మరెక్కడా 'కొంటెం' అలోచించచేసే సన్నివేశాలే కన్పించవు.

పాపాయి లాగి రూములో ఓ పురుషుని దర్శనంతో ఒక్కడి ప్రహసనం అంతా సహజత్వానికి అమడదూరంలో వున్నట్లు సాగింది. ఆ సన్నివేశాలన్నీ అతుకుల బొంతలై, సినిమా సంకలనం ప్రేక్షకుడికి అసంతృప్తిని, అసౌకర్యాన్ని కల్గించాయంటే అతిశయోక్తి కాదు.

ఈ సినిమా మాటల్లో ఓ 'దర్శక' మేనేజరు, ఆ ఆఫీసు వాతావరణం అంతటిలోనూ 'వెలితి' కన్పిస్తూనే వుంటుంది. పతాక సన్నివేశంలో పాత చింతకాయ పచ్చడిముగింపేకాని నవ్యత్వం ఎక్కడా దొరకదు. బాబూరావు చిట్కాలుకూడా చాలా చౌకబారుగా వున్నాయనిపిస్తుంది.

నటనావరంగా పరిశీలిస్తే, రాజేంద్రప్రసాద్ సులభరీతిలో నటించగలడేమో కాని అపరిపక్వమైన కథాసంవిధానంగల ఈపాత్రలో రాణించలేకపోయాడు. 'చిత్ర' మాత్రం ఫర్వాలేదనిపించింది. నూతన్ ప్రసాద్ ఏ తరహా పాత్రనైనా పోషించగలని, బాబూరావు పాత్రలో మరోసారి నిరూపించుకున్నాడు. విరళప్రదర్శనను సద్వినియోగం చేసుకోలేకపోయాడు దర్శకుడు.

ఈ సినిమాలో పాటలుకూడా అంతంతమాత్రంగానే వున్నాయి. మెలొడీ దర్శకుడు ఒకప్రాయపడినట్లుగా సుశీల సెంటిమెంటు, వినోద, రెండు సరిగాతేక, రమ్యత్వంకోసం 3 తు కు పాటలా సాగి ఈ సినీ చిత్రం!

జనవాణి

(3 వ పేజీ తరువాత)

నమ్ముకున్న రైతులు మొలగొలకు ఆకవదిలేశారు. ఫిల్టర్‌పాయింటు వున్నవారే మెరుగు. అయితే భాగర్బ నీటివసతి వుండి, అత్యవసరంగా కొత్త ఫిల్టర్ పాయింటు వేసుకుని, నాసరయ్యలైనా బ్రతికించుకుందామనుకుంటే, కరెంటు కాళ్ళ తిప్పలు పెడుతూంది. నేను నెలక్రితం పాయింటువేసి, కరెంటుకోసం దరఖాస్తుచేశాను: ఇప్పటిదాకా కనెక్షను మంజూరుకాలేదు. కరువుదినాల్లో ఒక్కరోజు ఆలస్యమైనా రైతుకెంతో నష్టం అది విద్యుత్ అధికారులు గ్రహించడం లేదు. ఈ కరువుకాలంలో అయినా కరెంటుశాఖ నిబంధనలు, నియమావళులను విడిచిపెట్టి సత్వరం కనెక్షను ఇవ్వకూడదా?

బుచ్చిరెడ్డిపాలెం - కె. టి. చంద్ర

★

పడుగుపాడు గ్రామపంచాయితి టెండరు నోటీసు

ఆర్ ఒ సి నెం 36/86 తేది 8-10-1986

నెల్లూరు జిల్లా కొవ్వూరు మండలం పడుగుపాడు గ్రామపంచాయితీలో ఈ క్రింది పనులు చేయుటకుగాను మరియు వస్తువులు సరఫరా చేయుటకుగాను సీల్డు టెండర్లు కార్యనిర్వహణాధికారి గారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని తేది 24-10-1986 శుక్రవారము మధ్యాహ్నం 2 గం॥ వరకు తీసుకొనబడి అదేరోజున మధ్యాహ్నం 3 గం॥కు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షమున సదరు టెండర్లు తెరువబడును. టెండర్లు దాఖలు చేయగోరువారు ఆయా ఐటములకు ఎదురుగా నిర్ణయించిన దరావత్తు 24-10-1986 తేది మధ్యాహ్నం 12 గంటల లోపున ఆఫీసునందు చెల్లించి రశీదు పొందవలెను. ధరావత్తు చెల్లించిన రశీదు జతకరపని టెండరు పరిగణింపబడవు. వనులు చేయుటకు రిజిష్టర్డు కంట్రాక్టర్లు మాత్రమే అర్హులగుదురు.

వ నం.	పని వివరం	ఎస్టిమేటు విలువ	చెల్లించవాల్సిన ధరావత్తు
1	సిద్దాశమంతర్ల (PWS) మోటారుకు పంపు షెడ్డు నిర్మాణం	రు. 22000/-	రు. 1100/-
2.	జమ్మిపాళెం రోడ్డునుండి ఖజాపల్లి డొంకవరకు గ్రావెల్ రోడ్డు వేయుట	20000/-	1000/-
3	కాటంరెడ్డివారి వీధిలో మారెం గోపాలరావు ఇంటినుండి బెల్లకొండ కృష్ణయ్య ఇంటివరకు మట్టి మరియు గ్రావెల్ రోడ్డు వేయుట	5500/-	280/-
4	చిన్నపడుగుపాడులో పంచాయతి బ్రాంచిరోడ్డు నుండి గుంజి విజయమ్మ ఇంటివరకు మట్టి మరియు గ్రావెల్ రోడ్డు వేయుట	2100/-	110/-
5	చిన్నపడుగుపాడులో కాటంరెడ్డివారి వీధిలో ఆర్ కృష్ణయ్య ఇంటినుండి పి రామయ్య ఇంటివరకు మెటల్‌రోడ్డు వేయుట	2500/-	130/-
6.	చిన్నపడుగుపాడు సరస్వతి నగర్‌లో షేక్ ఇస్మాయిల్ ఇంటినుండి గుండుబోయిన వెంకటేశ్వర్లు ఇంటివరకు గ్రావెల్ రోడ్డు వేయుట	3100/-	160/-
7.	సరస్వతినగర్‌లో నాగంజపల్లి మధుసూదనరావు ఫ్యాక్టరి నుండి ఇ. సత్యవతమ్మ నగర్ వరకు గ్రావెల్ రోడ్డు వేయుట	4400/-	220/-
8	బంగారుపాళ్యంలో ఎ. రఘురామయ్య ఇంటి నుండి ఎ మల్లారెడ్డి కాంపౌండువరకు మట్టి మరియు గ్రావెల్‌రోడ్డు వేయుట	7700/-	390/-
9.	బైపాసు రోడ్డునుండి జి.యు.టి. రోడ్డు వరకు వున్న పంచాయతి తారురోడ్డు రిపేరుచేయుట	10000/-	500/-
10.	శ్రీరామ మందిరం వద్దనుండి రచ్చబండ వరకు సైడుకాలువ నిర్మించుట	3700/-	190/-
11.	పంచాయతి ఆఫీసుదగ్గరవున్న సైడుకాలువను రిపేరుచేసి ఆర్ సి.సి. బండలు వేయుట	2400/-	120/-
12.	సాబ్జాదావీధిలో సైడుకాలువ సుదారుకు బండలు వేయుట	1500/-	80/-
13.	పాత హరిజనవాడవద్ద మెయిన్‌రోడ్డుకు ప్రక్కన వున్న సైడు కాలువ రిపేరుచేయుట	1900/-	100/-
14.	పాత హరిజనవాడ దేవాలయంవద్ద బోరింగు పంపుదగ్గరవున్న సైడుకాలువ రిపేరుచేయుట	700/-	40/-
15	పెద్దపడుగుపాడులో బైపాస్‌రోడ్డునుండి హరిజనవాడవరకు "స్పీడ్‌బ్రేకర్లు" ఏర్పరచుట	600/-	30/-
16.	బి. ఆనందరావు స్కూలునుండి పి. అన్నపూర్ణమ్మ ఇంటివరకు సైడుకాలువ నిర్మించుట	3500/-	180/-
17.	చిన్నపడుగుపాడు బ్రాంచిరోడ్డు లైబ్రరీ రూమ్ సమీపమున వున్న సైడుకాలువపైవున్న బండలు పగిలిపోయి వున్నందున అవితీసి ఆర్. సి. సి. 1 (ఒక) డయామీటరు తూములు వేసి రిపేరు చేయుట	2000/-	100/-
18.	పబ్లిక్ కొళాయిలకు దిమ్మెలను నిర్మించుట 1) బత్తల వెంకయ్య ఇంటివద్ద, 2) పెద్దపడుగుపాడు స్కూలువద్ద, 3) మసీదువద్ద, 4) రీడింగ్‌రూమ్, 5) పడుగుపాడు రమణయ్య ఇంటివద్ద, 6) ఆర్. ఎఫ్. రోడ్డుకో రైల్వే జంక్షన్, 7) పాతహరిజనవాడలో, 8) చంద్రమౌళినగర్, 9) పంచాయతి ఆఫీసువద్ద, 10) రామమందిరంవద్ద	8000/-	400/-
19.	ఈదూరు చెంచమ్మ ఇంటినుండి బి. నరసింహుల ఇంటివరకు పక్కరోడ్డుచేయుట	2000/-	100/-

II) వస్తువుల సరఫరా చేయుట — ధరావత్తు

1. మెర్క్యురి ల్యాంపు 250w (అథరైజుడు డీలర్లు అయిన జి ఇ.సి. మరియు క్రాంప్టన్ కంపెనీలు) మరియు 1½" జి.ఐ. పైపు 6', 3/20 పైపు 10 మీటర్లు క్లాంపులు వట్టి బోల్టులు సెట్లుతోసహా వగైరాలతో పూర్తి సెట్టు ఒకటికి రేటు (బల్బుతోసహా) కావలసిన సెట్లు 12 (పన్నెండు) — 1000/-

కె. వి. కృష్ణయ్య
కార్యనిర్వహణాధికారి

అనుభవాలు

(4-వ పేజీ తరువాత)

గారి మా ఫూరి దగ్గరలో వుంటే దిక్తలారు ఫిర్యాదు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌గా చేసుకుని కోరాను. వారు "స్పెషల్ డిప్యూటీ తహశీల్దార్ రెవిన్యూ ఆఫీసునుండి రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లను వచ్చేలాచేసి యెక్కువపనిచేసుంటే ఫిర్యాదులోనే వెయ్యాల్సివుంటుందని చెప్పారు. దుక్తలారు ఫిర్యాదులకు వెళ్ళడానికి వీలు లేదని చెప్పి, కావలి హెడ్ క్వార్టర్స్ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌గా వేశారు.

రెండు సంవత్సరాలు (1946 నుండి 1947 వరకు) కావలిలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశాను. 1946 సం. లో పంటలు సరిగ్గా పండలేదు. ఆ జిల్లా కలెక్టర్ శ్రీ జి. ఎ. వర్గీస్, ఐ. సి. యస్. గారు (ఆయన కుమారుడు, జి. వి. వింటోసి, ఐ. ఎ. యస్ మొన్నటి వరకు మద్రాసు ప్రభుత్వపు ఛీఫ్ సెక్రటరీగా వుంటూవచ్చినారు). కలెక్టర్ వర్గీస్ గారు వారి కావలి క్యాంప్‌లో తుమ్మల పెంట గ్రామమువచ్చి నా ఆజమాయిషీ వని తనిఖీచేసి 'The Revenue Inspector has done some genenine armoust work ....' అని గ్రామఅడంగలులో వ్రాసారు'

అప్పుడు ధాన్యము ఒక తాలూకా నుంచి ఇంకొక తాలూకాకు పంపడం నేరం. ఒక రోజు కొందరు రైతులు కావలినుంచి కందుకూరు తాలూకాకు వడ్లు తరలింప ప్రయత్నము చేస్తున్నారని తెలిసి. రాత్రి తొమ్మిదిగంటలప్పుడు నేను,నాబంట్రోతు వెంకటసుబ్బయ్య, మస్తాన్, సుబ్బయ్య అను ఇద్దరు పోలీస్‌కాన్‌స్టేబిల్స్‌తో కావలి కందుకూరు సరిహద్దు దగ్గర కాపలా వేశాము. రాత్రి 2-3 గంటలసమయంలో వడ్లబస్తాలను నాలుగు బండ్లలోవేసి తీసి కొని పోతూవుండగా వాటిని పట్టగిం చాము. ఆ రైతులు ప్రాధేయపడి కొంత పైకం లంచమీయ తయ్యారిన్నారు. నేను నిరాకరించాను, లంచం తీసుకోడం తప్పుగాను, తిరానికది మచ్చగా నా భావించేవాణ్ణి ఉదయమయ్యేలోగాకావలి తాలూకాఫీసుకు ఆ బస్తాలను చేర్చి, వెంటనే రిపోర్టువ్రాసి తహశీలుదారు శ్రీ మహమ్మద్ ఉస్మానాసాహెబ్ గారికిపంపాను. తహశీలుదారువారుగూడా ఆలస్యం లేకుండా నెల్లూరు కలెక్టరుగారికి రిపోర్టు పంపారు. రైతులమీద కావలి సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్‌గారి కోర్టులో కేసు పెట్టారు. కేసు విచారించి వారికి కొంత జుల్మానా, జైలుశిక్ష వేయడం జరిగింది. పోలీసులు వారికి బేడీలువేసి తీసికొని పోతూవుండగా ఆ రైతులు యేడుస్తూ నన్ను తిట్టుతూవెళ్ళిపోయారు. ఆద్భుత్యం మరువలేనిది. ఆ రోజంతా నా మనసు మనసులోలేదు ఏదో తప్పుచేసినవాడిలా విచారిస్తూ, ఆ దినమంతా ఆహారంగూడా తీసికోకుండా గడిపివేశాను. ఇటువంటి కేసుల్లో విధించిన జుల్మానాల్లో సగభాగం వరకు నిందితులనుపట్టుకొన్న ఆఫీసర్లకు బహుమానంగా ఇవ్వవచ్చునని, అప్పటి కావలి డిప్యూటీకలెక్టర్ శ్రీ ప్రభాకరరావు నాయుడుగారు నా విషయమై 'The R. I. has seired the stuff at the risk of his life. He deserves commendation and the grant of huge monetary reward' అని కలెక్టర్ గారికి సిఫారసు చేశారు. కాని కలెక్టర్ ఆఫీసువారు 'The R.I. has dare his duty. He is not entitled to any monetary reward' అని జవాబు వ్రాసికంపారు ఈ ఉత్తరువుతో నిరుత్సాహాన్ని కల్గించాయి.

8-12-1946 నుండి 14-12-46 వరకు 'పొదుపు వారం' అని ప్రకటించి ఆవారంలో నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లను యెక్కువగా అమ్మవలసిందని రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లందరికి తాఖీదు పంపారు. ఆవారంలో యెక్కువ సర్టిఫికేట్లు అమ్మినవారిలో జిల్లాలో రెండవ వాణ్ణిగా వచ్చినందున నెల్లూరుజిల్లా కలెక్టరుగారు నాకు 'రెడ్ ఎంట్రీ' యిస్తూ 27-6-1947 న ఉత్తరువులుపంపారు. రెవిన్యూ ఇన్‌స్పెక్టరుగా గణనీయమైన సేవచేసినందులకుకాబోలు జిల్లాలో నే తాత్కాలికంగా డిప్యూటీ తహశీలుదార్ ఉద్యోగంలో కొంతకాలముండగలవాలని నన్ను కలెక్టర్ శ్రీ జోనఫ్‌రెడ్డిగారు ఆడిగారు, కాని, నాకిష్టములేక రెండునంవత్సరములు పూర్తికాగానే, తిరిగి సెక్రటేరియట్‌కు వచ్చేశాను. ★

రక్షమాం! రక్షమాం!

శ్రీమతి ఆకెళ్ళ రాజ్యలక్ష్మి

భయం!
భయం!
తనరా
దాపురిస్తె
భయం!
భయం!
మహిషాసురమర్దనీ!
అభయం!
అభయం!
పులివేషం
పగటివేషం
పోస్టుమ్యాన్
పోలీస్ జవాన్
ఆఫీసు ప్యూన్
మున్సిపాలిటీ
ఎలక్ట్రిసిటీ,
ఇంటిముందు
ఆఫీసునందు
ఒకరా
ఇద్దరా
నిలువుదోపిడి
మరపించె
దసరా
మామూళ్ళు

వసూళ్ళు
మామూళ్ళు
ముట్టితే
ముఖం వికసింపు
ముట్టకపోతే
కక్షసాధింపు
ఈ-
వెలగాటం
వెవివెట్టి
వినేవాడేడి?
అమ్మా!
మహిషాసురమర్దనీ!
రక్షమాం!
రక్షమాం!
ప్రత్యక్షమై
పరాక్రమించు
అనాడు
రాక్షస సంహారం
ఈనాడు
దసరా
మామూళ్ళ
యముళ్ళ
సంహారం!

రాజులందరుహితమయ్యారు. అందుకని ఆయన్ను నేను మృగాంకుడు అంటాను. తెలుగుభాషను ఆయన గిరి తత్వంచేశారు ప్రౌఢ మహాకవుడుకూడా ఆయన గ్రంథాలకోలికి పోలేదు ఈనాటికి శ్రీనాథుని కవి ఇంకా కొనియాడేవారు, ఆధికారం నించేవారూ వున్నారు. అన్నారు గోపాలరెడ్డిగారు.

ఆంధ్రప్రదేశ్ సేవాధారణ ప్రధానాధికారి శ్రీ వేదాంతం నంగమేశ్వరశాస్త్రి శ్రీనాథజయంతి గ్రంథాన్ని సమీక్షించారు.

శ్రీ కె. వెంకటశివయ్య శ్రీనాథ మహాకవి కవితా వైభవాన్ని గురించి మాట్లాడుతూ శ్రీనాథుని కవిత్వం రసజ్ఞభోజ్యం. అతని కవితా సామ్రాజ్యం దిగ దంతుల మోసినది. శారదాదేవిని కట్టనాలను:డి

... ఇందిరాగాంధి భక్తురాలిన్ని" అంది. ఆమె వెళ్ళిపోయాక మరోనటి "ఎవరూ జర్నలిస్టులా వాళ్ళ దగ్గర నుండి తప్పించుకోడానికి ఎత్తిన అవతారం ఈమె ఇటీవల సొంత చిత్రనిర్మాణం ప్రారంభించింది ఎందుకో దాన్ని ప్రస్తావించింది. ఈమె చేసుంది చేసింది!" అంటూ పక్కనున్న వాళ్ళనునవ్వించింది.

టి. సుబ్బరామిరెడ్డి హిందీ, తెలుగు చిత్రాలు ప్రారంభం

రిషికపూర్, అనిల్ కపూర్, రాజ్‌బబ్బర్, అమ్రేష్‌పురి, ప్రేమ్ చోప్రా దేవెంద్రవర్మ మీనాక్షి శేషాద్రి, స్మితాపాటిల్, షర్మిలాటాగూర్, ఒక విశిష్టమైన పాత్రలో, రాజేష్‌ఖన్నా నటించే చిత్రాన్ని యాష్‌చోప్రా దర్శకత్వంలో ప్రముఖ పారిశ్రామికవేత్త. కళాబంధు తిక్కవరపు సుబ్బరామిరెడ్డి అక్టోబర్ 17 న ప్రారంభిస్తున్నారు. ఈ చిత్రం పేరు "మిస్టర్ విజయ్".

మహేశ్వరి పరమేశ్వరి పతాకంలో "నసీబ్" చిత్రాన్ని తెలుగులో నవంబర్ 22 నుంచి నిర్మిస్తున్నారు. ఇందులో అర్జున్, వెంకటేశ్, కార్తీక్, శోభన, అనుపమ్ ఖేర్, రావుగోపాలరావు, సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్, నూతన్‌ప్రసాద్ సుధాకర్, సుత్తివేలు, అల్లురామలింగయ్య, రాళ్ళపల్లి, మాదా మొదలైన వారితోపాటు మరో ఇద్దరు హీరోయిన్స్ ఉంటారు.

"నసీబ్" చిత్రాన్ని తెలుగులో నిర్మించడం చాలా కష్టమని కొందరనడంతో దానిని ఒక ఛాలెంజ్‌గా తీసుకొని సుబ్బరామిరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కొన్ని ముఖ్యమైన సన్నివేశాలను హాంకాంగ్‌లో చిత్రీకరిస్తారు.

సుబ్బరామిరెడ్డి "నసీబ్" బాగావున్న వ్యక్తి గనుక ఈ చిత్రం విజయ ఢంకా మ్రోగించి తీరుతుందని ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు.

ఛోటా తారలుకూడా రేట్లు పెంచేస్తున్నారు

జయప్రద హిందీ చిత్రాలతో, సొంత గొడవలతో, నిర్మాతలకు అందకుండా వుంది. జయసుధ మగబిడ్డను ప్రసవించాక నాలుగైదు మాసాలు విశ్రాంతి తీసుకోక తప్పదు. దీంతో రాధిక, రాధ, భానుప్రియ, సుహాసిని, రజని, అశ్విని వగైరా తారలంతాకూడా రేట్లు పెంచేస్తున్నారట. కాస్త పేరున్న హీరోయిన్‌లు లేకపోతే చిత్రాలను కొనడానికి ఎవ్వరూ ముందుకు రారు. అంచేత, నిర్మాతలు గత్యంతరంలేక వాళ్ళడిగినంత పారితోషికం చెల్లించక తప్పడంలేదు.

సంయుక్త మూవీస్ తదుపరి చిత్రాలు

ఇప్పుడు వెంకటేశ్‌తో ఓ చిత్రాన్ని తయారుచేస్తున్న డా. ఎం. శివపతిరెడ్డి వచ్చే ఉగాది రోజున ప్రారంభించే మరో చిత్రంలో నాగార్జున హీరో. వచ్చే సంవత్సరమే కోదండరామిరెడ్డిదర్శకత్వంలో ఇంకో చిత్రాన్ని నందమూరి బాలకృష్ణ హీరోగా ప్రారంభిస్తారు.

సాహిత్య సభలు

(4వ పేజీ తరువాత)

ప్రఖ్యాత సినిమా నిర్మాతయైన శ్రీ ఎం. యస్. రెడ్డి ఒక సభలో అమాట విన్న ప్పుడు నా ఆనందానికి అవధుల్లేవు అన్నారు ఉండేల

శ్రీనాథ జయంతి

వర్తమాన సమాజ ఆధ్వర్యంలో శ్రీనాథ జయంతి సభ, శ్రీనాథ జయంతి సభల ఉపన్యాసముల సంపుటి ఆవిష్కరణ 5 తేది టౌన్‌హాల్లో జరిగింది. సభకు కలెక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షించి శ్రీనాథ జయంతి సంపుటిని ఆవిష్కరించాను. కళ్యాణ శ్రీ వై బి రెడ్డి తమకుమారై స్వర్గీయ పోలంరెడ్డి యశోధర స్మారకార్థం ఏర్పరచిన సన్మానాన్ని తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్, శ్రీ కె. వెంకటశివయ్య స్వీకరించారు.

శ్రీనాథుడు సాహిత్యంలో అద్వితీయుడు. ఆయనను దగ్గరకు చేర్చుకున్న ప్రభువులు తీసుకెళ్ళారు. ఆయన కవిత్వం జలపాతంవలె, రమణీయ తరంగాలతో ప్రవహించే గోదావరివలె, మయూరి నాట్యంవలె వుంటుంది. యతిప్రాసలు ఆయన వెదికేవాడుకాదు వేయిసినవద్యాలనుకల్పి ఉప్పుగాపోస్తే, శ్రీనాథుని పద్యాన్ని సునాయాసంగా ఏరుకోవచ్చు. చక్కని నుడికారాలు ప్రవేశపెట్టారు. ఆయన కవిత్వం కమనీయం; కథురమణీయం, చిరస్మరణీయం. ఆయన తెలుగు కవికావడం తెలుగువారి అదృష్టం అంటూ ఆయన కవిత్వాన్ని సోదాహరణంగా, శ్రావ్యంగా శ్రోతలకు విని పించారు. వర్తమానసమాజ కార్యదర్శి శ్రీ అగస్త్యరెడ్డి వెంకురెడ్డి స్వాగత, వందనాలు చెప్పారు. ★

సినిమా

(9 వ పేజీ తరువాత)

రాజకీయరంగంలో నటి దీప

గాంధీజయంతినాడు నటి దీప మువ్వన్నెల బార్డర్ గల తెల్లచీర ధరించి, తల మీద కాంగ్రెస్ టోపీతో కనిపించింది. ఎ. వి. ఎం. స్టూడియోలో. పూజ్య గాంధీజీ పట్ల ఆమె గౌరవాన్ని ఇలా వ్యక్తం చేస్తూ దేమనని విచారిస్తే "ఇంతకాలం నాకో సంపాటుబడ్డాను. ఇటుపైన దేశానికి నావంతు సేవ ఏదైనా చెయ్యాలని ఉంది. పైగా, చిన్నప్పు

అత్యుత్తమమైన మోటార్లు
సుగుణా
మన్నికగల పంపుసెట్లు
సుగుణా
Phones:5189, Res:5152
M/s.మూర్తి ఇంజనీరింగ్ కం
సుబేదారుపేటరోడ్డు, నెల్లూరు-1

దోమపోటురాని వరి విత్తనం
M.T.V. 4870
ఈ రకము విత్తనములు
1-R-20 సీజనులో వేసు
కొనవచ్చును. మావద్దవున్నవి.
మందిపాటి గోపాలరెడ్డి
కాకుపల్లి

మీ సర్టిఫికేట్లు, డాక్యుమెంట్లు
బ్లూ ప్రింట్‌లు, వగైరాలకు
మీరు ఇచ్చినవెంటనే మా
ఆటో జెరాక్స్‌నందు
నిమిషానికి 30 కాపీలు
తీసి ఇవ్వబడును.
ఆటో జెరాక్స్
రాధాథియేటరు ఎదురు-నెల్లూరు
గ్రామ్స్: జెరాక్స్ ఫోన్: 3649

బాడుగకు
ఇవ్వబడును
చిన్నబజార్ మంచి వ్యాపార కూడలిలో 2 అంకణముల కొట్టు బాడుగకు ఇవ్వబడును.
వివరములకు:
ఫోన్: 6457

నెల్లూరు సబ్ కోర్టులో
O. S. 34 of 85
వాకాటి పెంచలరెడ్డి —వాది
1, వర్రేవల్లి సుబ్బారావు — ప్రతివాదులు
To.
5. వర్రేవల్లి కామేశ్వరమ్మ
W/o. నరశింహయ్య, మూలపేట,
నెల్లూరు అనువారికి నోటీసు—

పై నెంబరు దావాలో నీకుగల ఆక్షేపణలను 21-10-86 తేదిన పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకోవలసినది. లేనియెడల నీ పరోక్షమందు తీర్మానించబడును.

—యస్. వి. శర్మ.
వాది తరపు అడ్వకేటు.

బాడుగకు
ఇవ్వబడును
నెల్లూరు మంచిసెంటర్లో 1800
చ. అ. స్థలం. ఆఫీసులకు
కాన్వెంటుస్కూళ్ళకు అనుకూల
మైనది. వివరములకు:
ఫోన్: 5248

బలాది లేహ్యం
బలానికి ఆరోగ్యానికి అద్భుతమైనది
బలహీనత, గుండెదడ, ఆయాసము బ్లడ్ ప్రెషరును తగ్గించి శక్తి, రక్తవృద్ధి, ధాతుపుష్టి కలిగించును.
200 గ్రాం సీసా రు. 20 లు. మావద్ద ఆయుర్వేద ఔషధములు లభించును
అన్ని మందులషాపులలో దొరకును.
జనార్ధన ఆయుర్వేద ఫార్మసీ,
4/607 ఉస్మాన్‌సాహెబ్ పేట, నెల్లూరు

జె. వి. ఫైనాన్సు కంపెనీ

24/423-ఎ శాంతినగర్, నెల్లూరు-3.

మా కంపెనీ తృతీయ వార్షికోత్సవ సందర్భంగా ఖాతాదారులకు-శ్రేయోభిలాషులకు-డిపాజిటర్లకు

విజయదశమి శుభాకాంక్షలు

మీ సొమ్ముకు భద్రతతోపాటు అధికలాభం చేకూర్చే మా డిపాజిట్ స్కీములు

పెన్షనర్లకు, నెలనెలా క్రమంగా ఆదాయము కోరేవారికి ప్రత్యేకమైన పథకం!

ఫిక్సెడ్ డిపాజిట్

: నెలసరి వడ్డీరేటు :

కాలపరిమితి :	ఆరు నెలలు	సంవత్సరం	2 లేక 3 సంవత్సరములు
సంవత్సర వడ్డీరేటు	13%	14%	15%

నెలవడ్డీ అవసరం లేనివారికి యిదుగో **క్యుములేటివ్ డిపాజిట్**

కాలపరిమితి పూర్తికాగానే చెల్లింపబడు మొత్తం

	1 సం॥ రు. 3480	16%	వడ్డీరేటు
రు. 3000/-	2 సం॥ రు. 4035	17.5%	
	3 సం॥ రు. 4695	18.9%	

గమనిక : డిపాజిట్టు మొత్తం రు. 3000/ లకు తగ్గకుండా వుంటవలెను. ఆపైన రూ. 1000 లకు తక్కువగాని మొత్తము ను తీసికొనబడును. ప్రతి అదనపు రు. 1000/-లు ఒక సంవత్సరములో రు. 1160/- లు రెండుసంవత్సరములలో రు. 1345/-లు మూడు సంవత్సరములలో రు. 1565/-లకు పెరుగుతుంది.

గత మూడు దశాబ్దాలుగా వాహనాలపై రుణాలిచ్చు వ్యాపార సంస్థను సమర్థవంతంగా నడుపుతూ రవాణా రంగానికి ఎనలేని సేవచేస్తూ, ఆర్థికపరమైన యితరేతర పాలనానుభవాన్ని అపారంగా గడించిన జె. వి. రెడ్డిగారి కుటుంబ సంస్థే జె. వి. ఫైనాన్సు కంపెనీ-జె. వి. రెడ్డిగారే దీని ప్రధాన నిర్వాహకులు.

వ్యాపార రంగంలో పాలనానుభవాన్ని పొందిన న్యాయశాస్త్ర పట్టభద్రుడు జె. హర్షారెడ్డిగారు ఈ సంస్థకు అధిపతి. గత మూడు సంవత్సరాలలో ద్విచక్ర శకటములపై రుణవసతిని, తనకా రుణాలను, ఉపకరణములను అదెకిచ్చు పద్ధతిని, పౌల్ట్రీహార్ వ్యాపారస్తులకు ప్రాథమిక పెట్టుబడి సమకూర్చుట వంటి అనేక వుపయుక్తమైన పథకముల ద్వారా ప్రజలకు చేరువైన ఈ సంస్థ యిప్పుడు గృహనిర్మాణమునకుగూడా అవ్వలిచ్చుటకు సంకల్పించి పథకం సిద్ధంచేసింది

ఇందుకుగా మద్రాసులోగూడా కార్యాలయం స్థాపించి ఆ మహానగరంలో గృహనిర్మాణములకు రుణసౌకర్యం కలిగించడానికి సిద్ధముగా వుంది.

ఇంతటి బృహత్తరమైన కార్యక్రమం జయప్రదంగా నిర్వహించడానికై భూరినిధులు సమకూర్చుకొనవలసిన అవసరం వుంది. అందుకు త్వరలోనే ఈ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చి అనతికాలంలోనే పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా చేయ తలపెట్టింది.

జె. వి. ఫైనాన్సులో మీ పెట్టుబడి చేకూర్చు. భద్రత, అధికరాబడి!

డిపాజిట్లు సేకరణకుగా కంపెనీ నియమించిన వి. సి. రుక్మాంగదగారి నుండి వివరాలు తెలుసుకొనవచ్చును.

వి. సి. రుక్మాంగద
పోస్టల్ కాలనీ, నెల్లూరు-4.